News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :140 | ఖమ్మం | సోమవారం, జూలై 8, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 6 ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్

## మార్చి నాటికి ఎస్సారెస్పీ స్టేజ్ 2, పిప్రి, పాలెం వాగు, మత్తడివాగు, సదర్మట్, నీల్వాయి పూర్తి చేయాలని సీఎం రేవంత్? ఆదేశం

## తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీళ్లిచ్చే ప్రాజెక్టుల నిర్మాణం

## ఆయువుపట్టులాంటి డిస్ట్రిబ్యూటరీలపై దృష్టి

## ఆ ఆరింటికి రూ. 241 కోట్లు ఖర్చవుతాయని అధికారుల అంచనా

## వాటిని అసంపూర్తిగా, నిర్లక్ష్యంగా వదిలేసిన గత సర్కార్



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న, గత సర్కారు నిర్లక్ష్యం వహించిన పలు సాగునీటి ప్రాజెక్టులపై సీఎం రేవంత్?రెడ్డి స్పెషల్? ఫోకస్? పెట్టారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించి రైతులకు మేలు చేసేలా 6 ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు నిర్ణయించారు. గోదావరి, కృష్ణా బేసిన్లలో అర్ధంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల వివరాలన్నింటినీ ఇరిగేషన్? ఇంజనీర్ల నుంచి సీఎం ఆరా తీశారు. అందులో భాగంగా తక్కువ ఖర్చుతో త్వరగా పూర్తయ్యే ఎస్సారెస్పీ స్టేజ్? 2, పిప్రి, పాలెం వాగు, మత్తడివాగు, సదర్మట్, నీల్వాయి ప్రాజెక్టుల పనులను ఏడాదిలోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలంటూ అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి ఆయా ప్రాజెక్టుల పనులను వందకు వంద శాతం పూర్తి చేయాల్సిందిగా తేల్చిచెప్పారు. అందుకు తగ్గట్టు నిర్ణీత గడువును నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్?రెడ్డి ఆదేశించారు.

వీటి పనులను పూర్తి చేసేందుకు రూ. 241 కోట్లు ఖర్చవుతుందని, 48 వేల ఎకరాలకు నీరు అందుతుందని ఇరిగేషన్? అధికారులు అంచనాలను రూపొందించారు. నీల్వాయి ద్వారా మంచిర్యాల జిల్లా, పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందించేందుకు వీలవుతుంది.

### ఆ ఆరింటి పరిస్థితి ఇదీ..!

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్ 2 పనులను 2002లోనే ప్రారంభించారు. కానీ, 20 ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఆ పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ఇందిరమ్మ వరద కాల్వ ద్వారా వర్ధన్నపేట, కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట తదితర ప్రాంతాల్లో 4.40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చేలా ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. రూ.1200 కోట్ల అంచనాతో

వివరాలు 2లో..




# సమస్యల పరిష్కారం కోసమే.. తెలంగాణ సీఎంతో భేటీ అయ్యా

## ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి

## జూబ్లీహిల్స్ నుంచి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వరకు భారీ ర్యాలీ

సీకే న్యూస్ హైదరాబాద్ : విభజన సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయినట్టు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయని, సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని చెప్పారు. ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని

వివరాలు 2లో..



# తెలంగాణ గ్రూప్ -1 ప్రిలిమ్స్ ఫలితాలు రిలీజ్

సీకే న్యూస్ హైదరాబాద్ : గ్రూప్ -1 ప్రిలిమ్స్ ఫలితాలు రిలీజ్ చేసిం ది టీజీపీఎస్సీ. 1:50 నిష్పత్తిలో మెయిన్స్ కు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు వెల్లడిం చింది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వం కు మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించింది. పరీక్షకు వారం రోజుల ముందు హాల్ టికెట్లు విడుదల చేస్తామం ది. ప్రిలిమినరీ మార్కుల కటాఫ్ ను వెబ్ సైట్ లో అందుబాటులో

వివరాలు 2లో..

# బీజేపీలోకి రావాలంటే.. రాజీనామా చేయాల్సిందే

## ఈడీ కేసులున్న నేతలు బీజేపీలోకి రారు

## అధ్యక్ష మార్పు అంశం హైకమాండ్ పరిధిలోనిది

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



సీకే న్యూస్ హైదరాబాద్ : ఇతర పార్టీల తరపున గెలిచిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు బీజేపీలోకి రావాలంటే తప్పనిసరిగా ఆ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈడీ, సీబీఐ కేసులున్న నేతలను బీజేపీలోకి తీసుకునే అవకాశాల్లేవని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కొండగట్టు, ఇల్లందకుంట

వివరాలు 2లో..




# డ్రగ్స్ తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు

హైదరాబాద్ : మాదాపూర్ లోని రాయదుర్గం ది కేవ్ పబ్ కేసులో కీలక విషయాలు వెల్లడించారు మాదాపూర్ డీసీపీ. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారిలో మొత్తం 24 మందికి పాజిటివ్ అని తేలింది. వీరిలో

వివరాలు 2లో..



# నగరం వదిలేది లేదంటే నడువది

## ఒకేచోట నాలుగేండ్ల సర్వీసు ఉన్నవారందరికీ ట్రాన్స్‌ఫర్

## డిప్యుటేషన్‌పై పనిచేసినచోటూ పరిగణనలోకి

## నాలుగేండ్ల సర్వీసు ఉంటేదంపతులిద్దరూ బదిలీ

## సాధారణ బదిలీలపై ఆర్థికశాఖ క్లారిటీ

సీకే న్యూస్ హైదరాబాద్ : పట్టణాలు వదిలి గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగం చేయబోమంటే కుదరదని రాష్ట్ర సర్కారు పేర్కొంది. ఒకేచోట నాలుగేండ్ల నుంచి పనిచేస్తున్న వారందరినీ కచ్చితంగా బదిలీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. నాలుగేండ్లు సర్వీసు పూర్తయిన వారిని సాధారణ బదిలీల కింద ట్రాన్స్?ఫర్? చేయనున్నందున కొన్ని అంశాలపై ఆర్థికశాఖ క్లారిటీ ఇచ్చింది. ఒకవేళ ఉద్యోగులైన భార్యాభర్తలు ఒకేచోట

వివరాలు 2లో..

# విభజన సమస్యలపై సర్కార్ డెడ్‌లైన్

## నాలుగు నెలల్లో కంప్లీట్ చేసేలా కార్యాచరణ

## ఏపీతో కలిసి రోడ్‌మ్యాప్ తయారీపై కసరత్తు

## మొదటిసారి అంశాలవారీగా స్పష్టత

## షెడ్యూల్ 9, 10 సంస్థల్లో కార్పొరేషన్లవారీగా పరిష్కారం

## సయోధ్య కుదిరే వాటిపై కోర్టు కేసులు ఉపసంహరణ



సీకే న్యూస్ హైదరాబాద్ : విభజన సమస్యలను నాలుగు నెలల్లోగా పరిష్కరించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాలు డెడ్?లైన్ పెట్టుకున్నాయి. ఎంతకూ ఏకాభిప్రాయానికి రానివాటిని తప్ప మిగిలిన వాటన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని రెండు రాష్ట్రాల సీఎంలు డిసైడ్?అయ్యారు. అందులో భాగంగానే ఇరు రాష్ట్రాల సీఎస్‌లతో కూడిన ఉన్నతాధికారుల కమిటీ రెండు వారాల్లోపే సమావేశం కానున్నది. అందులోనే సగం అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నది.

వివరాలు 2లో..

# ఎల్లమ్మ తల్లికి తొలిబోనం..

## గోల్కొండ కోటలో ఘనంగా జాతర షురూ



## లంగర్ హౌస్ నుంచి కోట వరకు భారీగా తొట్టెల ఊరేగింపు

## పట్టు వస్త్రాలు సమర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్?, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

సీకే న్యూస్ హైదరాబాద్ : శివసత్తుల సిగాలు.. పోతరాజుల చర్నాకోలా ఆటలు.. తొట్టెల ఊరేగింపుల నడుమ ఆషాఢ బోనాల జాతర షురూ అయింది. యాపకొమ్మలు చేతిలో పట్టుకొని.. బోనాలను నెత్తిమీద పెట్టుకొని ఆడబిడ్డలు ఆలయాలకు పోటెత్తారు. నెలరోజుల జాతర ఆదివారం గోల్కొండ కోటలోని ఎల్లమ్మ తల్లికి తొలి బోనంతో

వివరాలు 2లో..

# సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ



- విద్యా మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- రేవంత్ సర్కారు విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తోందంటూ హరీశ్ రావు విమర్శలు
- కేసీఆర్ విద్యా వ్యవస్థ పటిష్టానికి అనేక చర్యలు తీసుకున్నారని వెల్లడి
- కాంగ్రెస్ పాలన విద్యా వ్యవస్థకు శాపంలా మారిందని ఆవేదన

వివరాలు 2లో..

# విభజన సమస్యలపై సర్కార్ డెడ్‌లైన్

- మొదటి పేజి తరువాయి

ప్రధానంగా 9,10వ షెడ్యూళ్లలో ఉన్న వివిధ కార్పొరేషన్లకు సంబంధించిన ఇష్యూస్?ను క్లియర్? చేయనున్నారు.

ఆ తర్వాత మరికొన్నింటిపై రెండు రాష్ట్రాల అభిప్రాయాలపై రిపోర్ట్? తయారు చేసి ఇరు రాష్ట్రాలకు చెందిన మంత్రుల కమిటీకి నివేదిస్తారు. ఆ కమిటీలో చర్చించి.. 90 శాతం వరకు సమస్యలకు పరిష్కారం చూపించాలని భావిస్తున్నారు. వచ్చే నెల పూర్తయ్యేలోగా ఉన్నతాధికారుల సమావేశాలు పూర్తయ్యేలా ప్లాన్? చేస్తున్నారు.

ఆ తర్వాత సెప్టెంబర్?లో మంత్రుల కమిటీ భేటీలు, నవంబర్, డిసెంబర్ లో సీఎంల భేటీలు నిర్వహించి విభజన సమస్యలన్నింటికీ చెక్?పెట్టాలని టార్గెట్? పెట్టుకున్నారు. ఇందుకోసం రోడ్?మ్యాప్?ను రెడీ చేసుకుంటున్నారు. ఇప్పటికే రెండు రాష్ట్రాల మధ్య విభజనకు సంబంధించి ఏయే అంశాల్లో.. ఎక్కడెక్కడ.. ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయనే దానిపై పూర్తి వివరాలు రెడీగా ఉన్నాయి. అంశాలవారీగా ఉన్నతాధికారులు, మంత్రుల సమావేశాల్లో వాటిపై ఏకాభిప్రాయం తీసుకుని క్లియర్? చేయనున్నారు. ఎంతకీ పరిష్కారం కాని వాటిపై కేంద్రంతో తేల్చుకోవాలని నిర్ణయించారు.

**కమిటీల్లో చర్చించాల్సిన అంశాలపై క్లారిటీ**

విభజన సమస్యల కోసం రెండు రాష్ట్రాలు రెండు కమిటీల ఏర్పాటుకు గ్రీన్? సిగ్నల్? ఇచ్చాయి. ఇందులో సీఎస్? ఉన్నతాధికారుల కమిటీతో పాటు మంత్రుల కమిటీ ఉన్నది. ఏ కమిటీలో ఏం చర్చించాలనే దానిపైనా క్లియర్?గా ఎజెండా రెడీ చేసుకోనున్నారు. అధికారుల కమిటీలో చర్చించే అంశాలపై కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 15వ తేదీ తర్వాత రెండు రాష్ట్రాల సీఎస్?లు, ఫైనాన్స్?సెక్రటరీలు, ఇతర ఉన్నతాధికారులు సమావేశం కానున్నారు.

ఏపీ స్థానికత కలిగిన 1,853 మంది విద్యుత్ ఉద్యోగుల వేతనాల వ్యత్యాసం, సర్దుబాటు అంశం, సివిల్?సప్లై డిపార్ట్?మెంట్?కు చెందిన ఫుడ్ క్యాష్ క్రెడిట్, వడ్డీ, ఏపీలో విలీనమైన ఏటపాక, గుండాల, పురుషోత్తమపట్నం, కన్నాయిగూడెం, పిచుకులపాడు పంచాయతీలను భద్రాచలంలో కలిపడంలాంటి అంశాలన్నీ అధికారుల మీటింగ్?ల్లోనే తేల్చేయనున్నారు.

**భూములు, నిధుల వాటాలపైనే పేచీ**

విభజన సమస్యల్లో రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బందికరంగా భూములు, నిధుల వాటాలే ఉన్నాయి. దీంతో ముందుగా చిన్న సమస్యలనే పరిష్కరించాలని నిర్ణయించారు. ఏపీకి హైదరాబాద్?లో లీజుకు భవనాలు, టీటీడీలో తెలంగాణకు భాగస్వామ్యం, రెండు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల పంపిణీ వంటి వాటిపై తెలుగు రాష్ట్రాలు సానుకూలంగానే ఉన్నాయి. ఇదే విషయాన్ని సీఎంల భేటీలోనూ ప్రస్తావించారు.

ఫిల్మ్? డెవలప్ మెంట్, టీఎస్ఎంఎస్ఐడీసీ, మినరల్? డెవలప్?మెంట్?ఆస్తుల పంపకాలు, షేర్లపైనా రెండు రాష్ట్రాలు చెరొక వాదనను వినిపిస్తున్నాయి. ఇక కొన్ని సంస్థల్లో జాయింట్?అకౌంట్ల కింద ఫిక్స్?డ్ డిపాజిట్లు రూ.2 వేల కోట్ల వరకు ఉన్నాయి. వీటిపైనా కూడా పేచీ నడుస్తోంది. భూములకు సంబంధించి.. డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ల్యాండ్ హోల్డింగ్స్ లిమిటెడ్ (దిల్)కు కేటాయించిన 5 వేల ఎకరాల భూమిని తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఆ జీవోపై ఏపీ ప్రభుత్వం రిట్ పిటిషన్ వేసి, స్టే ఆర్డర్ తెచ్చుకుంది.

ఏపీ స్టేట్ ఫైనాన్స్?కార్పొరేషన్ విషయంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు కార్పొరేషన్‌కు కేటాయించిన 250 ఎకరాలను తిరిగి తీసుకోవాలనుకుంటే.. దాన్ని కూడా వ్యతిరేకిస్తూ ఏపీ సర్కారు కోర్టులో స్టే తీసుకుంది. పదో షెడ్యూల్?లో ఉన్న ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కు సుప్రీం కోర్టు జారీ చేసిన ఆర్డర్స్ ప్రకారం 2017లో కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను మిగిలిన అన్ని సంస్థలకు వర్తింపజేయాల్సి ఉండగా.. దీనిపైనా రిట్?పిటిషన్?దాఖలైంది.

తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్? ఓపెన్? వర్సిటీ, తెలుగు అకాడమీ, జేఎన్?యూ ఫైన్?ఆర్ట్స్?యూనివర్సిటీకి సంబంధించి నిధుల పంపకాల్లో ఇబ్బందులు ఉన్నాయి. పవర్? బకాయిలపైనా కూడా రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య లేదు. దీంతో వీటిపై మంత్రుల కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. లేదా నేరుగా సీఎంలకు ప్రతిపాదిస్తారు.

# 6 ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్

- మొదటి పేజి తరువాయి

చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా మరో 33 వేల ఎకరాలకు నీళ్లిచ్చే పనులు పెండింగ్?లో పడ్డాయి.

కాకతీయ మెయిన్? కెనాల్?లోని 284 కిలోమీటర్? నుంచి 346 కిలోమీటర్? మధ్య లైనింగ్?ను తవ్వి ఇందిరమ్మ వరద కాల్వను నిర్మించాలనుకున్నారు. మొత్తంగా 13 చిన్నాపెద్ద డిస్ట్రిబ్యూటరీలను నిర్మించి ఉమ్మడి వరంగల్?, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు నీళ్లందించాల్సి ఉంది. ఎస్సారెస్పీ ఆధారంగా చేపడుతున్న మరో ప్రాజెక్టు పిప్రి ప్రాజెక్టు. నిర్మల్? జిల్లా లోకేశ్వరంలో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు 2021లో రూ.59 కోట్ల శాంక్షన్? ఇచ్చారు.

అయితే, అధికారులు రూ.70 కోట్లు కావాలని నివేదికలు పంపినా నాటి సర్కార్? రూ.59 కోట్లకే శాంక్షన్? ఇచ్చింది. ములుగు జిల్లా వెంకటాపూర్?లో రూ.203 కోట్ల అంచనా వ్యయంతో పాలెం వాగు ప్రాజెక్టును నిర్మించాలనుకున్నారు. 2021 నాటికే పూర్తి చేయాల్సి ఉన్న ఈ ప్రాజెక్టు పనులు ఇంకా జరుగుతున్నాయి. 10 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు ప్లాన్? చేసిన ఈ ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే 7 వేల ఎకరాలకు నీళ్లందుతున్నాయి. మరో 3,200 ఎకరాలకు నీళ్లందించే పనులు చేయాల్సి ఉంది.

ఆదిలాబాద్? జిల్లా తాంసిలో రూ.65.16 కోట్ల అంచనా వ్యయంతో కడుతున్న మత్తడివాగు ప్రాజెక్టులో పలు పనులు పెండింగ్?లో ఉన్నాయి. 9,700 ఎకరాల ఆయకట్టులో మరో 1,200 ఎకరాలకు నీళ్లందించే పనులు పెండింగ్?లో ఉన్నాయి. నిర్మల్? జిల్లా పొంకల్?లో సదర్మట్? మోడర్నైజేషన్? ప్రాజెక్టును 2021లో గత సర్కారు ప్రారంభించింది. రూ.597 కోట్ల అంచనా వ్యయంతో 13,120 ఎకరాలకు నీళ్లందించే ఉద్దేశంతో ప్రాజెక్టు పనులను మొదలు పెట్టారు. వీటి పనులు కూడా పెండింగ్?లో ఉన్నాయి.

అప్పట్లో మంచిర్యాల జిల్లా వేమనపల్లి అటవీ ప్రాంతంలో నీల్వాయి రిజర్వాయర్?ను నిర్మించాలని తలపెట్టారు. రూ.90 కోట్ల అంచనాలతో మొదలైన ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఆటంకంగా మారాయి. 13 వేల ఎకరాలకు నీళ్లిచ్చే ఉద్దేశంతో మొదలైన ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని గత సర్కారు రూ. 250 కోట్లకు పెంచింది. అయితే, ప్రాజెక్టు పనులు మాత్రం ముందుకు కదలలేదు. అటవీ ప్రాంతంలో అనుమతుల్లేకుండా పనులు మొదలుపెట్టారన్న ఉద్దేశంతో నిరుడు నేషనల్? వైల్డ్? లైఫ్? బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. 2017లో పర్యావరణ స్టేజ్? 1 అనుమతులకు దరఖాస్తు చేసుకోగా.. కేంద్రం అనుమతులిచ్చింది. అయితే, ప్రాణహిత రక్షిత అటవీ ప్రాంతంలో ప్రాజెక్టు చేపట్టారని ఆక్షేపించింది. దీంతో ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతున్నది. నిరుడు జూన్? నాటికి పూర్తి చేయాలని గత సర్కార్? భావించినా పనులు ఇంకా పూర్తి కాలేదు.

**డిస్ట్రిబ్యూటరీలపై దృష్టి పెట్టండి**

ఆయకట్టుకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్? ఆదేశించారు. గత ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌస్?లకే పరిమితమయ్యాయి. భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలను నిర్మించకుండానే వదిలేసింది.

# ఎల్లమ్మ తల్లికి తొలిబోనం..

- మొదటి పేజి తరువాయి

మొదలైంది. అమ్మవారికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పట్టువస్త్రాలు సమర్పించారు. లంగర్ హౌస్?లో భారీ వేదికపై బోనాలకు పూజలు చేసిన అనంతరం తొట్టెల, తొలిబోనంగా పిలిచే నజర్ బోనాలకు పూజలు చేసి ఊరేగింపు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్, మంత్రులు పోతరాజులతో కలిసి చర్నాకోలాలు చేతిలో పట్టుకుని ఉత్సాహపరిచారు. అనంతరం రథం, తొట్టెల ఊరేగింపు లంగర్ హౌస్ చౌరస్తా నుంచి ఫతేదర్వాజా, చోటా బజార్, బడా బజార్, గోల్కొండ చౌరస్తా నుంచి కోటకు చేరుకుంది. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమైన ఊరేగింపు గోల్కొండ కోటకు రాత్రి 7 గంటలకు చేరుకుంది. కిక్కిరిసిన గోల్కొండ కోట గోల్కొండ కోట వద్ద సంప్రదాయ డప్పులు, ఇతర సంగీత వాద్యాలతో దరువు వేస్తూ భక్తులు నృత్యాలు చేశారు. భారీ తొట్టెలు కోట ప్రధాన ద్వారం నుంచి అమ్మవారి ఆలయం వరకు ముందుకు సాగుతూ ఉండగా భక్తులు వెన్నంటి వెళ్లారు. కోట చౌరస్తా వద్ద పోతరాజుల చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.

చేతుల్లో కొరడాలు, నాలుకలపై నిమ్మకాయలతో పోతరాజుల ప్రత్యేక విన్యాసాలు ఉత్సవాలకు వన్నె తెచ్చాయి. ఓ వైపు తొట్టెల ఊరేగింపు, మరోవైపు భక్తులతో గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయం, పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఆలయ పూజారులు సాయిబాబా చారి, సర్వేశ్వర చారి ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా గోల్కొండ కోటలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అన్నిచోట్ల మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు హెల్త్? క్యాంపులు ఏర్పాటు చేశారు. కోటవద్ద మొబైల్? టాయిలెట్లను ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోల్కొండ, లంగర్? హౌస్? పరిసర ప్రాంతాల్లో 600 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తొలిరోజు ఉత్సవాల్లో మాజీ ఎంపీ వీహెచ్?, డిప్యూటీ మేయర్? మోతె శ్రీలతరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ , దేవాదయశాఖ కమిషనర్ హన్మంత్ రావు, హైదరాబాద్ కలెక్టర్ అనుదిప్ దురశెట్టి, నగర పోలీసు కమిషనర్? శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అరవింద్ మహేష్ కుమార్? తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రం ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడాలి: స్పీకర్**

ఈ సంవత్సరం బోనాలు స్పెషల్ గా ఉన్నాయని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గత పదేండ్లలో ఉన్న ప్రభుత్వ పెద్దలు, అధినేతలు ఈ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షభంలో ముంచిన విషయం తెలిసిందేనని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని, మనోధైర్యాన్ని ఇచ్చి ఆర్థిక సంక్షోభం నుంచి రాష్ట్రం బయటపడే విధంగా అమ్మవారి దీవెనలు ఇవ్వాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో మంచి వర్షాలు పడి రైతులు, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రజల కష్టాలన్నీ తీరాలన్నారు. సీఎం రేవంత్ సారథ్యంలో రాష్ట్రం పురోగతి సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.

**బోనాలకు రూ.20 కోట్లు: మేయర్**

గత ప్రభుత్వం బోనాల పండుగ కోసం రూ.15 కోట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.20 కోట్లు కేటాయించిందని జీహెచ్?ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ కు ధన్యావాదాలు తెలియజేశారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామన్నారు.

# బీజేపీలోకి రావాలంటే.. రాజీనామా చేయాల్సిందే

- మొదటి పేజి తరువాయి

ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ కింద అభివృద్ధి చేసే అవకాశాలున్నాయన్నారు. కరీంనగర్- %-%హసన్ పర్తి రైల్వే లేన్ సాధ్యాసాధ్యాలపై రూ.20 కోట్లతో చేపట్టిన సర్వే పనులు పూర్తయ్యాయని తెలిపారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఆదివారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం విభజన చట్టంలోని పలు అంశాలకు పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నా.. రాజకీయ లబ్ధి కోసం మరింత జఠిలం చేసి సమస్యను నాన్చుతూ వచ్చిందన్నారు. రెండు రాష్ట్రాల సీఎంలు సఖ్యతతో ఉన్నారని, చిత్తశుద్ధితో వ్యవహరిస్తే విభజన సమస్యలకు పరిష్కారం లభించే అవకాశముందని తెలిపారు.

'ఇప్పటికే కేసీఆర్ గోతికాడ నక్కలా ఈ భేటీని అడ్డం పెట్టుకుని మళ్లీ ప్రజలను ఎట్లా రెచ్చగొట్టాలా? అని ప్రయత్నిస్తున్నాడు. ఆ అవకాశం ఇవ్వొద్దని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరుతున్నా' అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పాలన నిజంగా బాగుంటే..పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరాలన్నారు. ఒకవేళ ఉప ఎన్నికలు జరిగితే కచ్చితంగా అన్ని స్థానాల్లో బీజేపీయే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్టేట్ ప్రెసిడెంట్ మార్పు, నూతన అధ్యక్షుడి ఎంపిక అంశం పార్టీ జాతీయ నాయకత్వం చూసుకుంటుందన్నారు. రామాయణ సర్క్యూట్ కింద ఇల్లంతకుంట, కొండగట్టు అలయాలను అభివృద్ధి చేసే అవకాశం ఉందని తెలిపారు. అందుకోసం తాను తప్పకుండా కృషి చేస్తానని, వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చుతామని స్పష్టం చేశారు. కరీంనగర్ %-%హసన్?పర్తి రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి సర్వే జరిగిందని, రైల్వే లైన్ వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని వెల్లడించారు.

# నగరం వదిలేది లేదంటే నడువది

- మొదటి పేజి తరువాయి

పనిచేస్తూ నాలుగేండ్ల సర్వీసు పూర్తయితే వారిని తప్పనిసరిగా ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాల్సి ఉంటుందని, అలా మార్చినప్పుడు కొత్త ప్రాంతాల్లో దగ్గరగా ఉండేలా వారికి పోస్టింగులు ఉండాలని పేర్కొంది. కొందరు ఉద్యోగులు బదిలీల నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకుని పైరవీలు చేస్తున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. చాలామంది ఉద్యోగులైన భార్యాభర్తల్లో ఒకరు నగరంలో, మరొకరు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. వీరంతా తమ జీవిత భాగస్వామి నగరంలో పనిచేస్తున్నందున తమను కూడా అక్కడికే బదిలీ చేయాలని 'స్పౌజ్ కేస్' నిబంధన కింద అడుగుతున్నారు. ఇలా అడిగేవారిని కచ్చితంగా నగరానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని, నగరంలో పనిచేసేవారినే వారి జీవిత భాగస్వామి ఉన్న గ్రామీణ ప్రాంతానికి మార్చేందుకు ఆప్షన్? ఉంటుందని ఆర్థిక శాఖ తెలిపింది. ఈ సారి బదిలీల విషయంలోనూ 2018లో సాధారణ బదిలీల సందర్భంగా జారీచేసిన 'సర్క్యులర్ మెమో నంబరు 2934-ఏ' ప్రకారం నిబంధనలు అనుసరించాలని సూచించింది. వేర్వేరు శాఖల్లోని ఉద్యోగ దంపతులు నగరంలో 20 ఏండ్లుగా పనిచేస్తున్నట్టు వివిధ శాఖల హెచ్?వోడీలు గుర్తించారు.

**శాఖల్లో లోపాన్ని ఆసరాగా చేసుకొని..**

శాఖల సమన్వయ లోపాన్ని ఆసరాగా చేసుకుని దంపతులిద్దరూ స్పౌజ్ కేసు నిబంధనను తమకు అనుకూలంగా మార్చుకుని, నగరంలోనే 20 ఏండ్లుగా కొనసాగుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే దంపతులు పోస్టులు ఖాళీలేక నగరానికి రాలేకపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వీరిద్దరూ వేర్వేరు శాఖల్లో పనిచేస్తున్నా సరే.. ఇద్దరికీ నగరంలో నాలుగేండ్ల సర్వీసు పూర్తయితే కచ్చితంగా ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని ఆర్థిక శాఖ మెమోలో స్పష్టం చేసింది. ఇలాంటి సందర్భాల్లో స్పౌజ్ కేసులు పరిగణనలోకి తీసుకుని వారికి గ్రామీణ ప్రాంతాల్లో ఒకే చోట పోస్టింగ్ ఇవ్వాలని, స్పౌజ్ కేసు నిబంధనలు దుర్వినియోగం కాకుండా చూడాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. దీంతో సాధారణ బదిలీలకు ఒక శాఖలో ఒక కేడర్?లో 40 శాతానికి మించకుండా చూడాలనే నిబంధన విధించారు. దీనిపై అనేక శాఖలు సందేహాలు వ్యక్తం చేస్తుండగా.. ఇదే మెమోలో వివరణ ఉందని ఆర్థిక శాఖ తెలిపింది. ఉదాహరణకు.. ఒక శాఖలో ఒక కేడర్?లో మొత్తం మంజూరైన పోస్టులు వంద ఉంటే.. వీటిలో 60 ఖాళీలున్నాయనుకోండి. మిగిలిన 40 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారనుకోండి. 40 శాతం నిబంధన కింద 40 మందిలో 16 మందిని మాత్రమే బదిలీ చేయాలని ఆర్థికశాఖ 2018 మెమోలోనే వివరణ ఇచ్చింది. దానినే ఇప్పుడు కచ్చితంగా అమలుచేయాలని, మొత్తం పనిచేస్తున్న 40 మందిని బదిలీచేయడానికి వీల్లేదని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది.

## పుట్టింది బతకడానికే కానీ..
# చావడానికి కాదు

- మొదటి పేజి తరువాయి

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని భట్టి విక్రమార్క పరామర్శించారు. ప్రభాకర్ కుటుంబ సభ్యులతో మాట్లాడిన డిప్యూటీ సీఎం..ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రైతు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు భట్టి.. రైతులెవరూ ఆత్మహత్య చేసుకోవద్దని సూచించారు. ప్రభాకర్ ఆత్మహత్యకు కారకులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు భట్టి విక్రమార్క. ప్రభాకర్ భూమికి సంబంధించి శాశ్వతమైన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

# డ్రగ్స్ తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు

- మొదటి పేజి తరువాయి

24 మందిలో ప్రముఖులు ఉన్నారన్నారు డీసీపీ. పబ్ లోని డీజేలతో కలిసి నిర్వాహకులు డ్రగ్స్ అమ్మినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం పబ్ ఓనర్లు నలుగురు పరారీలో ఉన్నారు.. వారిపై కేసు బుక్ చేశామన్నారు డీసీపీ. అన్ని సాక్షాలు సేకరిస్తున్నాం.. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి.. ఎవరు సప్లయ్ చేస్తు న్నారనే వివరాలు ఆరా తీస్తున్నామన్నారు. డ్రగ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తామన్నారు మాదాపూర్ డీసీపీ.. స్కూళ్ళు, కార్పొరేట్ సంస్థలు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. డ్రగ్స్ అమ్మినా, వినియోగించిన కఠిన చర్యలు తప్పవన్నారు డీసీపీ. ది కేవ్ పబ్ మేనేజర్ శేఖర్ ను అదుపులోకి తీసుకున్నాం.. ఎన్ డీపీఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేశామన్నారు .. మత్తు పదార్థాలు బయటనుంచి తీసుకొని పబ్ లోకి ఎంటర్ అయ్యారని చెప్పారు. సోషల్ మీడియా లో ప్రచారం ద్వారా అందరూ పబ్ లో గాదర్ అయ్యారని అన్నారు. విచారణ అనంతరం పబ్ ను క్లోజ్ చేస్తామన్నారు. నగరంలో అన్ని పబ్ లను తనిఖీ చేస్తామన్నారు. అమెజాన్, టీసీఎస్ వంటి పెద్ద కంపెనీలు ఉద్యోగులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించాలని మాదాపూర్ డీసీపీ వినీత్ సూచించారు. గతంలో కూడా ఈ పబ్ లీక్ తరహా పార్టీలు జరిగాయను అనుమానాలున్నాయన్నారు. పబ్ ఓనర్స్ ను అదుపులోకి తీసుకుంటే మరింత సమాచారం వస్తుందన్నారు. ప్రస్తుతం పబ్ నిర్వాహకులు నలుగురు పరారీల్లో ఉన్నారని మాదాపూర్ డీసీపీ చెప్పారు.

పోలీసుల రైడ్ లో మరికొంత మంది ప్రముఖులు దొరికారు. ఫొటోగ్రాఫర్ మహేష్ చంద్ర, ప్రముఖ అకౌంటెంట్ ఆదన్ చారి, అమెజాన్ సీనియర్ అసిస్టెంట్ ఎండీ షఫీ, అమెజాన్ కంపెనీలో సాఫ్ట్ ఎంప్లాయ్ కిరణ్ బాగానీ , ఎవరెస్ట్ మసాల వ్యాపార వేత్త మనీష్ గిరిధర్, అనిమేటర్ చింతం పూజిత్ , మ్యుజిషియన్ అబ్దుల్లా ఆయూబ్, బిజినెస్ మ్యాన్ మహ్మద్ రఫీ, అవంతి డిగ్రీ కాలేజీ విద్యార్థి సాయి ప్రనీత్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కిరణ్ కుమార్, టీసీఎస్ ఎంప్లాయి సందీప్, బీఎఫ్ ఎక్స్ ఆర్టిస్ట్ పోతూరు వంశీకృష్ణ, బిజినెస్ మ్యాన్ ఎండీ రజా ఉన్నారు.

# తెలంగాణ గ్రూప్ -1 ప్రిలిమ్స్ ఫలితాలు రిలీజ్

- మొదటి పేజి తరువాయి

ఉంచుతామని ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 9న గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. ఎగ్జామ్ కు మొత్తం మూడు లక్షల 20వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్ష పూర్తయ్యాక ప్రైమరీ కీ రిలీజ్ చేసిన టీజీపీఎస్సీ.. జూన్ 17లోపు అభ్యంతరాలు తెలపాలని సూచించింది. అభ్యర్థుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్న టీజీపీఎస్సీ బోర్డు.. ఇవాళ ఫైనల్ కీ రిలీజ్

# సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ

:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పట్టించుకోవడంలేదని విమర్శించారు. గతంలో విద్యా వ్యవస్థ పటిష్టం కోసం కేసీఆర్ అనేక చర్యలు చేపట్టారని వివరించారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు పాటుపడ్డారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ సర్కారు విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని, వసతులు అంతంత మాత్రమేనని, తగినంత మంది టీచర్లు లేరని, పుస్తకాల కొరత, తాగునీటి కొరత ఉన్నాయని హరీశ్ రావు వెల్లడించారు. జీతాల చెల్లింపు ఆలస్యమవుతోంది ఆరోపించారు. విద్యాశాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ అంశాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని హరీశ్ రావు తన లేఖలో విమర్శించారు. మీరు అధికారంలోకి వచ్చి ఏడు నెలలయింది... కొత్తగా మీరు చేసిందేమీ లేకపోయినా, గత ప్రభుత్వం చేసిన వాటిని కొనసాగిస్తే బాగుండేది అని హితవు పలికారు. కాంగ్రెస్ సర్కారు పాలన తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రభుత్వ పాఠశాలలకు శాపంలా మారిందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజన పథకం హెల్పర్లకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 9 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని స్పష్టం చేశారు.

# సమస్యల పరిష్కారం కోసమే .. తెలంగాణ సీఎంతో భేటీ అయ్యా

- మొదటి పేజి తరువాయి

ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి రాగా.. పార్టీ కార్యకర్తలు, నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాక విభజన సమస్యలపై చొరవ తీసుకుని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లెటర్?రాశానని చెప్పారు. రెండు రాష్ట్రాల సీఎంల భేటీకి ఇదే ముందడుగని తెలిపారు. తన లెటర్?కు సానుకూలంగా స్పందించిన రేవంత్?తో శనివారం సాయంత్రం భేటీ అయ్యానని వివరించారు.

**భారీ ర్యాలీగా వచ్చిన టీడీపీ అధినేత**

నారా చంద్రబాబు నాయుడు జూబ్లీహిల్స్ లోని తన నివాసం నుంచి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీగా తరలి వచ్చారు. తెలంగాణ టీడీపీ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ భవన్‌లో బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్‌గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమోహన్ రావు, జాతీయ ఉపాధ్యక్షుడు చిలువేరు కాశీనాథ్, జాతీయ క్రమ శిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, ప్రేమ్ కుమార్ జైన్, టి.జ్యోత్స్న, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ ప్రసూన, బండి పుల్లయ్య, నందమూరి సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

## డీసీహెచ్ఎస్ గా నియమితులైన సందర్భంగా మంత్రి పొంగులేటిని కలిసిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ఖమ్మం ఆస్పత్రుల పర్యవేక్షక అధికారి(డీసీహెచ్ఎస్)గా నియమితులైన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ .. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆదివారం కలిశారు. డీసీహెచ్ఎస్ గా నియమితులైన తర్వాత హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లోని పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. అనంతరం ఆయనకు పుష్పగుచ్చం అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సిబ్బంది నియామకాన్ని చేపట్టిన నేపథ్యంలో.. వైద్య సేవలు విస్తృతంగా అందించాలని ఆయనను ఆదేశించారు.

## రేషన్ కార్డులు జారీ చేయాలి...

- రేషన్ కార్డు లేని వారి ఇబ్బందులు తొలగించాలి..
- పథకాలు పొందడంలో రేషన్ లోపం..



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 07:**రేషన్ కార్డు లేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సంవత్సరాలు గడుస్తున్న రేషన్ కార్డు జారీ చేయడం లో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు,రుణ సదుపాయం లాంటి ఎన్నో అవసరాలకు తీర్చడానికి రేషన్ కార్డు ముఖ్యమైనదిగా ఉంది. ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలు తీరడం లేదని ఆరోపించారు. రేషన్ కార్డు లేని వారికి,రేషన్ కార్డు లో పేరు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న తరువాత ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఎన్నికలు ముగిసిన ప్రభుత్వ హామీలు అమలు జాప్యం జరుగుతుందన్నారు. హామిలు నెరవేర్చడానికి ఓట్లకే పరిమితమైందన్నారు. ప్రజల సమస్యలు నెరవేర్చడానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు..

- ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్తు హాథిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు, అలాగే ఎమ్మార్పీఎస్ 30 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూలూరుపాడు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ దెబ్బెందుల సాయికుమార్ మాదిగ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో వేడుకలు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఈ సందర్భంగా జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ జూలూరుపాడు సుజాత నగర్ ఇన్చార్జ్ చంగల గుర్నాథం మాదిగ మాట్లాడుతూ... 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేస్తున్నటువంటి అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో మాదిగలు నడవాలని ఏబిసిడి వర్గీకరణ సాధనకై ప్రతి వ్యక్తి అన్నకి అండగా అండగా నిలబడాలి. కోటి మంది మాదిగలకు ఆత్మ గౌరవాన్ని మోసుకొచ్చిన ఉద్యమం.. లక్షల మంది వికలాంగులను గుండెకు హత్తుకున్న ఉద్యమం..30 లక్షల వితంతువుల కన్నీటిని తుడిచిన ఉద్యమం... 60 లక్షల మంది ముసలోళ్ల బతుకులకు భరోసానిచ్చిన ఉద్యమం... చిల్లులు పడ్డ పసిపిల్లల గుండెలకు జీవనం పోసి సంజీవనై నిలిచిన ఉద్యమం... పేదవాడి జీవనానికి ఆరోగ్య శ్రీ పద్ధతిని కల్పించిన ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమమని కొనియాడారు.... రాబోయే రోజుల్లో కృష్ణ అన్న ఏ పిలుపు ఇచ్చిన జూలూరుపాడ మండల మాదిగలంతా సిద్ధంగా ఉండాలని అన్నారు.. డబ్బుకి పదవికి లొంగకుండా మందకృష్ణ మాదిగ మరో అబినవ అంబేద్కర్ అనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు..

ఈ కార్యక్రమంలో చాపల మడుగు రామ్మూర్తి మాదిగ

మాజీ మండలాధ్యక్షుడు కాకట్ల కృష్ణ మాదిగ చాపలమడుగు నరసింహారావు మాదిగ. గార్లపాటిశివకృష్ణ. చంగాల నరసింహారావు .సముద్రాల పవన్ కుమార్.రంజిత్ కుమార్ .

ఈసనపల్లి కళ్యాణ్. పవన్ .వెంకట్. నిఖిల్ .వికాస్. ఈసన్నపల్లి నాగరాజు . వెంకట రామారావు. చంటి. కత్తి గోపి . నేలల అశోక్.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

- ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి.
- మాదిగ అమరుల త్యాగం మరువలేనిది.
- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 7:**ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు మోడీ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాదులోని లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. 30 ఏళ్లుగా ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కోసం మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు పోరాటం చేస్తుంటే కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎన్నికల ముందు మాదిగల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక మొహం చాటేస్తున్నారని మండిపడ్డారు .30 ఏళ్ల వర్గీకరణ పోరాటంలో తెల్లబండ్ల రవి, నడిమిట్టి దామోదర్, ములుగు మహేష్, దర్శనాల భారతి, సిర్ర నాగేశ్వరరావు, మీరా సాహెబ్, పెద్దడా ప్రకాష్ రావు, ప్రభాకర్ వంటి అమరులు అమరత్వం పొందారని వారి త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ అమల య్యేంతవరకు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం పోరాటం చేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు సుంచు లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్, రాష్ట్ర కార్యదర్శులు చుక్క అశోక్, దుబ్బ నాగేష్, పెద్దింటి శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి మహంకాళి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఒగ్గు సోమయ్య, చింత ప్రవీణ్ ,బొల్లె రాజన్న,వస్కుల జయరాజ్, కనుకు రవి ,లక్ష్మణ్, జానీ, సుధాకర్, మహేష్, బిక్షం, నాగయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం



**సి కె న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జులై 7:**ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల పార్టీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పుట్ట దేవరాజు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల పార్టీ పార్టీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పుట్ట దేవరాజు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ,ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి , పాల్గొని ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగిరేయడం జరిగినది అనంతరం మాదిగల ముద్దుబిడ్డ అణగారిన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం జరిగినది .

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు. కొట్టే శివ, మట్టెడ బాలస్వామి ,గుట్ట కళ్యాణ్, చిలుక రాజు, కొట్టే కళ్యాణ్, మాచర్ల బాబు విహెచ్పిఎస్, మండల నాయకులు, కొట్టే అంటోని మండల నాయకులు ,ఏనుట్ల గణేష్, గంగారపు చిన్ని ,నక్క పవన్ ,కొట్టే భాస్కర్ ,నక్క శీను, గంగారపు అశోక్ ,తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ,ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి , పాల్గొని ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగిరేయడం జరిగినది అనంతరంమాదిగల ముద్దుబిడ్డ అణగారిన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించడ మైనది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు. కొట్టే శివ, మట్టెడ బాలస్వామి ,గుట్ట కళ్యాణ్, చిలుక రాజు, కొట్టే కళ్యాణ్, మాచర్ల బాబు విహెచ్పిఎస్ మండల నాయకులు, కొట్టే అంటోని మండల నాయకులు ,ఏనుట్ల గణేష్, గంగారపు చిన్ని ,నక్క పవన్ ,కొట్టే భాస్కర్ ,నక్క శీను, గంగారపు అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి





- గడ్డం వెంకటేష్ (డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి)
- పల్లె మధుకృష్ణ (డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు)

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జూలై 7:**యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అనేక పరిశ్రమలు ఉన్నాయని వాటిలో మాత్రం స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, బెంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వడం వల్ల స్థానిక యువత ఉద్యోగ అవకాశాలు లేక, ఉపాధి లేక గ్రామాలలో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని జై కేసారం గ్రామంలో యువజన సర్వే నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా చౌటుప్పల మండల పరిధిలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వల్ల స్థానిక యువత హైదరాబాద్, భువనగిరి ఇతర ప్రాంతాలకు వెళ్లి చాలీచాలని వేతనాలతో ఉదయం నుండి రాత్రి వరకు వెట్టిచాకిరి చేసి వస్తున్నారని వారు అన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, చట్టం ప్రకారం స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలలో 60 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉన్న ఏ ఒక్క పరిశ్రమ కూడా వాటిని అమలు చేయకుండా యదేచ్ఛగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని పనిలో పెట్టుకుని స్థానిక యువతను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలలో ఏదైనా ప్రమాదం జరిగినా బయటికి రాకుండా లో లోపలనే కుటుంబ సభ్యులతో కుమ్మక్కయి వ్యవహారాలు నడిపిస్తున్నారని వారు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో పొల్యూషన్ విపరీతంగా ప్రవహిస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కనీసం స్పందించడం లేదని వారన్నారు. వీరితోపాటు మాజీ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బోదాస్ వెంకటేశం, డివైఎఫ్ఐ నాయకులు బోదాస్ నరేష్, వనం విజయ్ కుమార్, పాలమాకుల రాకేష్, పొట్ట సుందర్, రాగీరు నవీన్,రుద్రోగోని మధు, తుపాకుల సాయి, డబ్బుటి వంశీ, దొడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- బి. శ్రీనివాస్ యాదగిరిగుట్ట డిపో మేనేజర్






**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 07:**ఈనెల 19 న యాదగిరిగుట్ట నుండి అరుణా చలానికి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బందారం శ్రీనివాస్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ చేసే భక్తులు,ప్రయాణికుల కొరకు ఈనెల 19న రాత్రి 8 గంటలకు యాదగిరిగుట్ట నుండి ప్రత్యేక బస్సులు ప్రారంభమైన 20న ఉదయం కాణిపాకం, సాయంత్రం గోల్డెన్ టెంపుల్ దర్శనాల అనంతరం 21 పౌర్ణమి రోజున ఉదయం అరుణాచలం గిరి ప్రదక్షిణ చేసుకునే అవకాశాన్ని భక్తులకు , ప్రయాణికులకు ఆర్టీసీ ద్వారా కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బస్సుల చార్జీలు, దర్శనం చార్జీలు, ఇతర వివరాలు , పూర్తి సమాచారం కోసం పోన్ నెంబర్లను

(1) 9885103165
(2) 7382836203
(3) 9154298676
(4) 9959226310.

సంప్రదించాలని ఆయన కోరారు.

## ఎంపీ ని కలిసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ వెలిమినేటి సురేష్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 7.** భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల్ కిరణ్ కుమార్ రెడ్డి గారిని పెద్ద అంబర్పేట్ లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ,భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ రాష్ట్ర కార్యదర్శి ఏనగండ్ల సుధాకర్ , భువనగిరి టౌన్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కరీం భాయ్..

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

- టీ. బి జాయింట్ డైరెక్టర్ రాజేశం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 07,** వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని టీ.బి జాయింట్ డైరెక్టర్ రాజేశంఅన్నారు.ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారులు,ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీల తో టి.బి జాయింట్ డైరెక్టర్ రాజేశం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి జాయింట్ డైరెక్టర్ కు వివరించారు. వైద్యశాఖ అధికారులను, ఎంపీడీవోలను, పంచాయతీ సెక్రెటరీ లను వారి పరిధిలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, పైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికున్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి కాలువను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని అన్నారు. ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు.

డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, విద్యార్థులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అదేవిదంగా విద్యార్థులకు నెల కు ఒకసారి వైద్య పరీక్షలు చేయు విధంగా వైద్య శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాల్సిందిగా టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశం ను కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, డి టి సి ఓ శ్రీనివాస్, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి సుకృత మరియు జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## మలోత్ తండా హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ తరపున 20,016 రూపాయలు ఆర్థిక సాయం మరియు నిత్యవసర వస్తువులు చేయూత

ప్రార్థించే పెదాల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని చేయూత ఇవ్వడం జరిగింది



**సికె న్యూస్:జూలై 07,**
మిర్యాలగూడ నియోజకవర్గం, జంకుతండా గ్రామపంచాయతీ, మలోత్ తండా కు చెందిన మాలోత్ హరి నాయక్ కుమారుడు కిరణ్ కుమార్ (పాప) కు ఇటీవల బైక్ ఆక్సిడెంట్ జరగగా కోమాలో వెళ్లిపోయి ప్రాణంతో కోలుకొని ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని మలాత్ తండా హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ముందుకొచ్చి ఆర్థిక సాయం చేయాలని మానవ దృక్పథంతో ఆలోచించి ఆ కుటుంబానికి భరోసాగా నిలవాలని 20016 రూపాయలు ఆర్థిక సాయం మరియు నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది . అదేవిధంగా మాలోత్ తండా హెల్పింగ్ హ్యాండ్ గ్రూపు నుండి సహకరించిన దాతలు శంకర్ నాయక్ ఎంపీడీవో, రవీందర్ నాయక్ తాజా మాజీ సర్పంచ్ , పవన్ నాయక్, నాగు నాయక్, శ్రీరాములు,జ్యోతిరామ్ , రాజ్ కుమార్ , రాజేష్ ,నవీన్ నాయక్, ఈ కార్యక్రమంలో మలోత్ తండా హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ నుండి రవీందర్ నాయక్, ,జ్యోతిరామ్, శ్రీరాములు ,రాజేష్ నాయక్ పాల్గొని ఆర్థిక సాయం మరియు నిత్యవసర వస్తువులు అందజేశారు. అదేవిధంగా వాళ్ళు మాట్లాడుతూ ఆపద ఉంటే ఎవరినైనా ఆదుకుంటామని అదేవిధంగా యువత రోడ్ల మీద వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని వారు సూచించారు.

## నీటి సరఫరా విభాగం కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- ఉత్సహంగా కార్మికుల మహాసభ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 07,**కొత్తగూడెం మున్సిపల్ శాఖ పరిధిలోని కిన్నెరసాని నీటిపథకం విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు మున్సిపల్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేష గిరిభవన్' లో కిన్నెరసాని వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధమ మహాసభ ఆదివారం కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరైన కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని, వీరి శ్రమకు తగిన వేతనం అమలు చేయాలనీ, క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో అనారోగ్యం పాలుకాకుండా యూనిఫామ్ అందజేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మహాసభలో ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, కార్మికులు గోపి సురేష్ కార్మికుల పాల్గొన్నారు. అనంతరం యూనియన్ నూతనక కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రబెల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా శివకుమార్, చాట్ల శైలు, ప్రధాన కార్యదర్శిగా రఫీ, సహాయ కార్యదర్శులుగా నాగభూషణం, కోశాధికారిగా మధుకర్ రెడ్డితో పాటు మరో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# భద్రాచలాన్ని ఒకటే పంచాయతీగా ఉంచాలి.

- మూడు పంచాయతీలుగా చేస్తే భద్రాచలం అస్తిత్వాన్ని కోల్పోతుంది.
- ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 07,**భద్రాచలాన్ని ఒకటే పంచాయతీగా కొనసాగించాలని, మూడు పంచాయతీలుగా విభజిస్తే భద్రాచలం తన అస్తిత్వాన్ని కోల్పోతుందని, భద్రాచలాన్ని మూడు పంచాయతీలుగా విభజించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం గ్రామ పంచాయతీని మూడు పంచాయతీలుగా విభజిస్తూ చేసిన జీవోను రాష్ట్ర గవర్నర్ ఆమోదించడాన్ని వారు తప్పుపట్టారు. దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీని మూడు పంచాయతీలుగా విభజిస్తే తన అస్తిత్వాన్ని కోల్పోతుందని మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర విభజనలో భద్రాచలం కు అనుకుని ఉన్న ప్రాంతమంతా ఆంధ్రాలో కలవడంతో భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందనీ, పట్టణంలో సేకరించిన చెత్తను కూడా పారబోయడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నామని, స్మశాన వాటికకు కూడా స్థలము లేదని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీని మూడు ముక్కలు చేస్తే పాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని, అభివృద్ధికి దూరమవుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మూడు పంచాయతీల ప్రతిపాదనను ముందుకు తెచ్చిన సందర్భంలో సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే అధికార, ప్రతిపక్ష పార్టీలు అనివార్యంగా భద్రాచలం గ్రామ పంచాయతీని ఒకే గ్రామ పంచాయతీ గా కొనసాగిస్తామని హామీలు గుప్పించాయని అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభల్లో భద్రాచలం ఒకే గ్రామ పంచాయతీగా కొనసాగించేందుకు కృషి చేస్తామని ప్రకటించారని నేడు మూడు గ్రామ పంచాయతీలుగా చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం ను ఒకే గ్రామపంచాయతీ గా కొనసాగించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీని మూడు పంచాయతీలుగా విభజించే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, వై వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, నకిరికంటి నాగరాజు, భూపేంద్ర, జి లక్ష్మీకాంత్ నాయకులు బి జె ఎల్ పి దాసు ఎంబీఎస్ నారాయణ జి నాగలక్ష్మి, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శేషజీవితం సుఖమయం కావాలి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 07,**కొత్తగూడెం : ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు, కార్మికుల శేషజీవితం సుఖమయం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. కొత్తగూడెం మున్సిపల్ శాఖలు విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన మర్రి లక్ష్మిని ఆదివారం ఉర్దూఘర్ నందు జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ మర్రి లక్ష్మి 35 సంవత్సరాలు మున్సిపల్ శాఖలో విధులు నిర్వహించి ఉత్తమమైన సేవలందించారని, ఆమె అనుభవాన్ని మున్సిపల్ శాఖ భవిష్యత్లో వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ శాఖా నుంచి లక్ష్మికి రావాల్సిన టర్మినల్ బెనిఫిట్లు త్వరితగతిన అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్, సిపిఐ నాయకులు అల్లి హనుమంతు, అల్లి రాఘవులు, అల్లి శేఖర్, ముత్తమ్మ, రాందాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**సి కే న్యూస్ రాజాపేట (మహామ్మద్ జహంగీర్) జులై 7** మండలంలోని సొమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006-2007 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకొని తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తులను కుటుంబస్థితిగతులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారికి విద్యాభివృద్ధులు నేర్పిన గురువులకు ఘన స్వాగతం పలికి వేదికపై శాలువా, పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులంతా సహపంక్తి భోజనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురువులు,మహేందర్ రెడ్డి,మల్లారెడ్డి,వంశీకృష్ణ ప్రభాకర్,దశమంత రెడ్డి,శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూలై 7:** చౌటుప్పల్ మండలంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భవం దినోత్సవ వేడుకలు అలాగే మందకృష్ణ మాదిగ 60 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ. మాదిగ జాతికి దొరికిన ఒక గొప్ప వరమని ఇలాంటి వ్యక్తి మాదిగ జాతిలో మళ్లీ పుట్టకపోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు పోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహజన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ దేవేందర్.ఎస్సీ ఎస్టీ బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము మాదిగ ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ కన్వీనర్ ఊదరి శ్రీకాంత్ మాదిగ.మాదిగ జర్నలిస్ట్ పోరం జిల్లా కన్వీనర్ ఉదరి శ్యాంసుందర్ మాదిగ బోదుల నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ వెంకట్. చేకూరి బాబు.బోయ సంపత్. బోయ అరవింద్ తూర్పుంటి వంశీ. బర్కం పవన్. బోయ జోసెఫ్. పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని

- దళిత సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



**సి కే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్తు హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంలో అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడగా హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనితో శ్రీనివాస్ మృతికి కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో జూలూరుపాడు మండలం జూలూరుపాడు అంబేద్కర్ సెంటర్ లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. అనంతరం ఎస్సై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ..... ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ తన మరణ వాంగ్మూలంలో పేర్కొన్న వారందరి పైన చర్యలు తీసుకోని వారిని ఉద్యోగాల నుండి సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఒక దళిత ఎస్సై స్థాయి అధికారికి ఇలాంటి పరిస్థితి ఏర్పడినదాన్ని బట్టి దళితులపై ఏవిధమైన వివక్ష కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ వారు సైతం ఎస్సై తనకు అవమానం జరిగిందని ఆత్మహత్య చేసుకుంటే కనీసం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించకపోవడం శోచనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు వేల్పుల నరసింహారావు, తెలంగాణ ఎమ్మార్పీఎస్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు నాగరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చెంగల గురునాథం, సిపిఎం మండల నాయకులు, వలమల చంద్రరావు, మండల అధ్యక్షులు దెబ్బందుల సాయి, మాల మహానాడు నాయకులు, ఇలంగి తిరుపతి, వేమూరి కనకయ్య, సురేష్, ప్రభాకర్, మంద దేవేందర్, నారపోగు నరసింహారావు, పోతురాజు రాము, తదితరులు పాల్గొన్నారు,

## కేర్చిపల్లి-సుంకిశాల గ్రామాల మధ్య అద్వాన్నంగా మారిన మెటల్ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి....



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 7.** సిపిఎం-డిమాండ్
కేర్చిపల్లి-సుంకిషాల గ్రామాల మధ్యన అధ్వానంగా మారి రైతాంగానికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న మెటల్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి లు డిమాండ్ చేశారు

ఆదివారం గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా కేర్చిపల్లి-సుంకిశాల గ్రామాల మధ్యన రైతులు తమ పొలాల వద్దకు వెళ్లే మెటల్ రోడ్డు పూర్తిగా గుంతలమయమై రోడ్డుపై ప్రయాణం చేసే రైతులను ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతుందని అన్నారు గత 20 సంవత్సరాల క్రితమేసిన రోడ్డును గత ప్రభుత్వం అధికారులు,ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో పూర్తిగా గుంతలమయమై అనేకమంది రైతులు వర్షాకాలంలో ఆ గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారని వెంటనే మండల జిల్లా స్థాయి అధికారులు,స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు స్పందించి మెటల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా గ్రామంలో ఇండ్ల మధ్యన ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన వేయాలని విద్యుత్ లైన్లు లేని వీర్లగడ్డలోని చివరి ప్రాంతంలో నూతన విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని కోరారు గ్రామంలో 15 కుటుంబాలకు ఇండ్లు లేక గుడిసెలు, చిన్నచిన్న రేకుల ఇళ్లలో నివసిస్తూ కాలం గడుపుతున్నారని గ్రామంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లను మంజూరు చేయాలని వీర్ల గడ్డ నుండి అటు వెలువర్తి ఇటు కేర్చిపల్లి గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డుకు లింకుగా ఉన్న 1000 మీటర్ల మేరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్కురి ముత్యాలు, సిపిఎం శాఖ కార్యదర్శి దయ్యాల సత్య రాములు నాయకులు లోడే మల్లయ్య కందకట్ల సాయిరెడ్డి దయ్యాల మల్లేశం గ్రామానికి చెందిన రైతులు దయ్యాల ఐలయ్య,ఐలయ్య ఉంగరాల శ్రీను,బండారు జంగయ్య,ఏనుగు బానురెడ్డి,బండారు యాదమ్మ,శ్యామల లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు

## జటప్రోలు గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 30 వ ' ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- మందకృష్ణ మాదిగ 60 వ' జన్మదిన వేడుకలు
- ప్రాణాలైనా అర్పిస్తాం ఏబిసిడి సాధిస్తాం
- జటప్రోలు గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులు





**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భవం దినోత్సవ వేడుకలు అలాగే మందకృష్ణ మాదిగ 60 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యాదగిరి మాదిగ , ఎంఎస్పి నాయకులు మంద నరసింహ ,కొల్లాపూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు సులిగిరి శ్రీనివాసులు మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసారు.అలాగే మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ, మాదిగ జాతికి దొరికిన ఒక గొప్ప వరమని ఇలాంటి వ్యక్తి మాదిగ జాతిలో మళ్లీ పుట్టక పోవచ్చునని వారు అన్నారు రానున్న రోజుల్లో మందకృష్ణ మాదిగ అడుగు జాడల్లో అందరూ నడవాలని వారు తెలిపారు మందకృష్ణ మాదిగ కేవలం మాదిగ సామాజిక వర్గ ప్రజలకే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల కొరకు కూడా శ్రమిస్తున్నాడని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తించాలని వారు గ్రామ ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు మాదిగ ,ఉపాధ్యక్షుడు భానుప్రసాద్ మాదిగ బన్నీ మాదిగ ,కార్తీక్ మాదిగ ,శివ మాదిగ ,రామ చంద్రుడు మాదిగ ,కురుమయ్యా మాదిగ , శరమంద మాదిగ,చంద్ర శేఖర్ మాదిగ ,సింహాద్రి మాదిగ ,శివ మాదిగ , గ్రామ పెద్దలు తదితర సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పూర్తి, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.....



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూలై 7,** ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో స్థానిక అంబేద్కర్ నగర్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్ 30 వ ఆవిర్భావ, ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని ఆలేరు (యం) మండల కేంద్రం లో ఎం ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆత్మగౌరవ నినాదంతో ఎస్ సి రిజర్వేషన్లు సమానంగా పంపిణీ చేయాలని డిమాండ్ తో మంద కృష్ణ మాదిగ సారథ్యం లో పురుడు పోసుకున్న మాదిగ దండోరా మాదిగల తో పాటు ఎస్ సి ఉపకులాలకు, పీడిత వర్గాల కు ఆత్మగౌరవ దిక్సూచి గా నిలిచి అస్తిత్వ ఉద్యమాలకు అండగా ఉంటునే మానవీయ ఉద్యమాలు నిర్మించి వికలాంగుల, వృద్ధుల, వితంతువుల పెన్షన్ పెంచాలని పోరాటం చేసి ఫలితం రాబట్టిందని, గుండె జబ్బుల చిన్నారుల ఉచిత ఆపరేషన్ల కోసం ఉద్యమించి ఆరోగ్యశ్రీ సాధించిందని, తెలంగాణ పోరాటం లో గల్లీ నుండి ఢిల్లీ దాకా దండోరా దరువు మోగించి తెలంగాణ ఉద్యమం పతాక స్థాయికి చేరడం లో కీలక పాత్ర పోషించిందనీ, తెలంగాణ అమరుల కుటుంబాలకు న్యాయం కోసం నినదించిందని, రేషన్ కార్డ్ బియ్యం కోటా పెంచాలని పోరాటం చేసి ఫలితం రాబట్టిందనీ, మహిళల పై జరుగుతున్న హత్యాచారాల ను అరికట్టడం కోసం నిందితులపై సత్వర శిక్షలు పడేవిధంగా ఉద్యమించి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ను సాధించిందని, అనాథ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమాలు నిర్మించిందనీ

సమాజం లో సబ్బండ వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా భాదితుల పక్షానా దండోరా తన గొంతు వినిపించిందనీ భవిష్యత్ లో కూడా ఎస్సీ ఏబీసీడి వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో చట్టబద్ధత కోసం ఉద్యమిస్తూనే, సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ, అగ్రవర్ణ పేదలను కలుపుకుని మహాజన రాజ్య సాధనకై మంద కృష్ణ మాదిగ నేతృత్వం లో దండోరా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు తాటికాయల నరేందర్ మాదిగ, గూడెపు మధు మాదిగ, పట్టణ నాయకులు సోమవారం జయరాజు, గందమల్ల కిష్టయ్య, సిరిపురం ఎల్లయ్య, కందుల లక్ష్మయ్య, యాదగిరి, సాగర్, కందుల భాస్కర్, ముద్దేపాక బాబు, మహేందర్, కోనపురం పరశురాములు, పవన్, రాజు.

# మాదిగ జాతి ఆత్మగౌరవ పతాకం ఎమ్మార్పీఎస్ జెండా...

- ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం...
- అలవాల రాజా పెరియార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 07,** భద్రాచల పట్టణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూపతి రావు కాలనీ, సుభాష్ నగర్ కాలనీ, లంబాడి కాలనీ, జగదీష్ కాలనీ జగదీష్ కాలనీ వివిధ కాలనీలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జెండా ఆవిష్కరణ ను మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైక్య ఎంఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె సుహాసిని మాదిగ లు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్ పాల్గొని మాట్లాడుతూ ...జులై 7 మాదిగ జాతి ఆత్మగౌరవ దినోత్సవంగా జరుపుకోవాలని, మాదిగ జాతి ఆత్మగౌరవ పతాకం ఎమ్మార్పీఎస్ జెండా మాత్రమేనని అన్నారు. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల గా ప్రజల విశ్వాసాన్ని ఆదరణను అభిమానాన్ని పొందుతూ సుదీర్ఘకాలంగా నిలబడ్డ రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమ సంఘం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని,ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ చరిత్ర వెనుక అనేక ఆటుపోట్లు నిర్బంధాలు నిందలు దుష్ప్రచారాలు, వెన్నుపోట్లు నమ్మకద్రోహాలు కుట్రలు కుతంత్రాలు ఆకలి, ప్రాణ త్యాగాలు ఇలా అనేక కష్టాలు పడి మాదిగ ,మాదిగ ఉప కులాల ప్రజలకు బంగారు బాట వేసేందుకు 30 ఏళ్లుగా శ్రమిస్తున్న ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని ఆయన అన్నారు. 30 ఏండ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఇంత దృఢంగా ప్రజల్లో నిలబడడానికి గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి సమర్థవంతమైన నాయకత్వమే ప్రధాన కారణం అని, మాదిగజాతి పట్ల సమాజం పట్ల మరింత బాధ్యతాయుతమైన పాత్రను ఎమ్మార్పీఎస్ పోషిస్తుందని అన్నారు. మాదిగ హక్కుల ఉద్యమంగా ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ మానవ హక్కుల ఉద్యమంగా రూపాంతరం చెంది సమాజం లో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు ,సమాన హక్కులు, సాధించడం జరిగిందని అన్నారు. ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో గౌరవ మందకృష్ణ మాదిగ ఉద్యమ ఉద్యమం వలన ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని, వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు పెన్షన్ దారులకు పెన్షన్ పెరగటం, ఆరోగ్యశ్రీ , మహిళ రక్షణ ఫాస్ట్ ట్రాక్ కోట్లు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు భరోసా కల్పించడం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పరిరక్షించుకోవడం, ఇలా అనేక చట్టాల అమలులో ఎమ్మార్పీఎస్ పాత్ర కీలకమని గుర్తు చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నందు సామాజిక ఉద్యమాల పితామహులు, ప్రజా గొంతుక మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి 60 జన్మదిన వేడుకను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో హిజ్రాల ఆశీర్వాదంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోట ప్రభాకర్ మాదిగ, ఉంగుటూరు వీరరాఘవులు మాదిగ, కొట్టేసాయి మాదిగ, ఈటి అశోక్ మాదిగ, సూదుల వీరస్వామి మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ, మంద నరేష్ మాదిగ, పోలేపాక వెంకటకృష్ణ మాదిగ, శ్రీకాంత్, పందు మాదిగ, నగేష్ మాదిగ, శంకర్, రాజు,ఎంఎంఎస్ జిల్లా జిల్లా అధికార ప్రతినిధి తెల్ల సమ్మక్క, జిల్లా ఉపాధ్యక్షురాలు వేల్పుల సూర్యవాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, ఎస్కే సాల్మ, పుల్లూరి సంధ్య, సన తను, లక్కీ, స్వీటీ ,కరుణ, కారుమూరి భవాని, లంకేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యల సాధన కోసం నేనేంటో నిరూపిస్తా -బి. వి.రామారావు.

### గల్లీ నుంచి ఢిల్లీ దాకా కొట్లాడి పరిష్కరిస్తా - షేక్. ఖాదర్ బాబా



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** జర్నలిస్టులకు కష్టసుఖాలలో తోడు నిలబడతామని టి.యూ.డబ్ల్యూ.జే(ఐ.జే.యూ )అనుబంధ సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బర్ల వెంకట రామారావు (టి.వి.9),(బి. వి.ఆర్)అన్నారు. పట్టణంలోని చెర్రీస్ రెస్టారెంట్ లో టి.యూ .డబ్ల్యూ. జే (ఐ జే యూ )అనుబంధ సత్తుపల్లి ప్రెస్ క్లబ్ మొదట సమావేశం నిమ్మగడ్డ శ్రీకాంత్ (సూర్య పేపర్ ఆర్ .సి) అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బీవీ రామారావు (టి .వి.9),ప్రధాన కార్యదర్శి చక్రపు త్రిమూర్తులు (వార్త), టి.యూ. డబ్ల్యూ. జే (ఐ. జే.యూ) రాష్ట్ర నాయకుడు ఎస్.కె ఖాదర్ బాబా,సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ,మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్న కాలంలో జరిగే ప్రతి కార్యక్రమం జర్నలిస్టుల సమస్యల సాధన కోసం ఉంటుందని, తనపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరు కాలర్ ఎగరేసేలా పనులు చేస్తానన్నారు. తాను మాటలు చెప్పనని, చేతలతోనే చూపుతానని, రానున్న రోజులలో తాను చేసే కార్యక్రమాలే తానేంటో నిరూపిస్తాయన్నారు. సత్తుపల్లిలో రెండు ప్రెస్ క్లబ్ లు ఏర్పడడానికి కొందరు సీనియర్లే కారణమని వివరించారు. సీనియర్లను ప్రశ్నిస్తే తట్టుకోలేకపోయారని, గత 21 ఏళ్లుగా తాను జర్నలిజం లో ఉన్నానని ఏనాడు ఒకరిపై బురద చల్లలేదన్నారు. నిరుపేద జర్నలిస్టుల సమస్యలను తెలుసుకుంటూ, వారి కష్టసుఖాలలో తోడుంటానని, ప్రెస్ క్లబ్ వారికి అండగా నిలుస్తుందన్నారు. న్యాయబద్ధంగా జర్నలిస్టులు వ్యవహరించాలని. కలం కార్మికులు పదునైన వార్తలను సంధిస్తేనే గుర్తింపు ఉంటుందన్నారు. పాత్రికేయుల కలమే మాట్లాడాలని ఈ సందర్భంగా నూతన జర్నలిస్టులకు తెలిపారు. పత్రికలలో చిన్న ,పెద్ద అనేవి ఉండవని,సమస్యను గుర్తించి వార్త ప్రచురిస్తే ,పరిష్కారం అదే వస్తుందన్నారు. కొందరు సీనియర్లు అవహేళనగా మాట్లాడుతున్నారని , వారి మాటలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో ఆటు,పోట్లు ఉంటాయని విమర్శించే వారిని పట్టించుకోకుండా తమ పని తాము చేసుకువాలన్నారు. వార్తలను రాసేటప్పుడు సహనం, ఓపిక, నిజాలను నిర్భయంగా రాయగలిగే ధైర్యం ఉండాలని, అలా ఉన్నప్పుడే జర్నలిస్టుకి గౌరవ, మర్యాదలు పెరుగుతాయన్నారు. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తానని, జర్నలిస్టుల ఎదుగుదలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఎస్.కె ఖాదర్ బాబా మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యల సాధన కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా కొట్లాడి పరిష్కరించగలిగే శక్తి సామర్థ్యాలు టి.యూ.డబ్ల్యూ. జే ( ఐ జే యూ) యూనియన్ కి ఉన్నాయన్నారు. యూనియన్ కి అనుబంధంగా ప్రెస్ క్లబ్ లు లేవని కొందరు మాట్లాడుతున్నారని, అవగాహన లేని వారి మాటలను పట్టించుకోవద్దని, గత ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న టీజేఎఫ్ యూనియన్, ఐజేయు యూనియన్లకు మధ్య ప్రెస్ క్లబ్ ఎన్నికలు హోరాహోరీగా జరిగిన వాటిలో ఐజయు అనుబంధ ప్రెస్ క్లబ్ లు పలుచోట్ల ఘనవిజయాలు సాధించిందని గుర్తు చేశారు. అవగాహన లేని వారి మాటలను పట్టించుకోని మనసులు పాడు చేసుకోవద్దని జర్నలిస్టులకు సూచించారు. కొందరు ప్రెస్ క్లబ్ ని లేకుండా చేస్తామంటున్నారని, అహంకారపూరిత మాటలు మాట్లాడే ముందు ఓసారి ఆలోచించుకోవాలన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టుకి ఇంటి స్థలాన్ని సాధించే బాధ్యత తాను తీసుకుంటానని ఈ సందర్భంగా మాటిచ్చారు.

**సి.పి.ఐ పార్టీ తరపున సన్మానం**

నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ, మండల కార్యదర్శి యోబులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన తమ పార్టీ పోరాటాలకు ఎప్పుడు సిద్ధమేనని, ఇండ్ల స్థలాల సాధనకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ఈ సమావేశంలో జెమినీ సతీష్, గురవయ్య, గద్దల సుబ్బారావు, ఐ శ్రీను, తడికమళ్ళ అప్పారావు, పురేటి శ్రీను, మునీర్, రామకృష్ణ, బత్రా శ్రీను, పాషా, టీ న్యూస్ రామకృష్ణ, షణ్ముఖ, కోట అశోక్ రాజా, రాంప్రసాద్, కిరణ్, విజయ్, రహీం, నాగేశ్వరరావు, సూర్య, రమణ, ప్రభాకర్, జంగం కిరణ్, శ్రీను, గణేష్, విష్ణు, కృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేణు డ్యాన్స్ అకాడమీ లో చిన్నారుల ప్రతిభ అద్భుతం, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూలై 7,** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని పద్మావతి గార్డెన్స్ లో శనివారం రోజు సాయంత్రం వేణు డ్యాన్స్ అకాడమీ చే నిర్వహించిన డ్యాన్స్ ప్రోగ్రాం లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారికి చిన్నారులు ఘనంగా స్వాగతం పలికారు.ఆ తర్వాత పిల్లలు డ్యాన్స్ లు చేశారు.వారు చేసిన డ్యాన్స్ లను బీర్ల ఐలయ్య వీక్షించారు. ఆ చిన్నారుల ప్రతిభ ను చూస్తూ వారి తల్లిదండ్రులు కళ్ళలో వస్తున్న ఆనందం ఒక ఐ ఏ ఎస్, ఐ పి ఎస్ లను సాధించినట్లుగా ఉందన్నారు. చిన్నారుల డ్యాన్సులు చాలా సంతోషాన్నిచ్చాయన్నారు. డాన్స్ మాస్టర్ వేణు, వారి డ్యాన్సర్స్ అందరికీ నా తరపున ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.

## చిటోజి పల్లి మడిగెల రాములమ్మ కుటుంబానికి సహాయం అందించిన యువ నాయకుడు శ్రీకాంత్



**చేగుంట జులై 07 (సి కె న్యూస్ ) రిపోర్టర్ కొండి శ్రీనివాస్** చేగుంట మండలం చిట్టోజి పల్లి గ్రామానికి చెందిన మడిగేలా రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ వారికి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దూరి రాజు గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు మడిగెల నవీన్ సుధాకర్ రవి ఎల్లం మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 10, 11 లో భువనగిరి పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి...




**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూలై 7,** ఆదివారం రోజున భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆవాజ్ జిల్లా విస్తృత సమావేశం జరిగింది ఈ సమావేశానికి హాజరైన ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఆగస్టు 10, 11 తేదీలలో భువనగిరి పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు సమాజంలో లౌకికవాద భావాలు వివిధ వర్గాల ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించే విధంగా లౌకికవాద ప్రజాతంత్ర శక్తులకు బలం చేకూరే విధంగా ఈ శిక్షణ తరగతులు సందర్భంగా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు దేశ ప్రజల మధ్య సోదర భావం పెంపొందించి సేవా దృక్పథం కలిగించే విధంగా విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు దోహదపడతాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఈ సమావేశానికి పట్టణంలోని మైనార్టీ నాయకులు ఆవాజ్ జిల్లాల ముఖ్య నాయకత్వం హాజరయ్యారు అనంతరం శిక్షణా తరగతుల నిర్వహణ కొరకు ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు న్యాయవాది ఎం ఏ రహీం, ఆహ్వాన సంఘం అధ్యక్షులు షేక్ మీరా, ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, ఎండి షాబుద్దీన్, ఎండి పాషా భాయ్, ఎండి రషీద్, ఎండి అస్గర్ అలీ, ఎండి ఉస్మాన్, ఎండి యాకూబ్ గౌస్, ప్రధాన కార్యదర్శి ఎంఏ ఇక్బాల్,

కార్యదర్శులు మీర్ యూసుఫ్, ఎండి ఇమామ్ పాషా, షేక్ ఉమర్, మీర్ ఖాజా, అలీ అబ్దుల్ మతిన్, కోశాధికారి ఎస్కే లతీఫ్ ప్రచార కార్యదర్శి షేక్ హమీద్ పాషా తదితరులను ఆహ్వాన సంఘం కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఏ ఇక్బాల్ ఎస్కే లతీఫ్ ఎస్కే హమీద్ పాషా ఎండి గౌస్ షేక్ యూసుఫ్ ఇమామ్ పాషా ఎండి షాబుద్దీన్ షేక్ ఉమర్ యాకూబ్ అబ్దుల్ ఉస్మాన్ అబ్దుల్ రెహమాన్ రషీద్ ఎండి జహంగీర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రఘురాముడు..మీ అందరివాడు



- రాజకీయాలకతీతంగా ప్రజాసేవ చేస్తా
- సీపీఎం, (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యాలయాల సందర్శనలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- సాయిబాబా ఆలయంలో పూజలు, కరుణగిరి చర్చిలో ప్రార్థనలు

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** రాజకీయ పార్టీలకతీతంగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, అందరివాడిగా ఉండి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఆయన నగరంలోని వీడీవోస్ కాలనీలో సాయిబాబా దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరిలోని ఫోర్త్ ఎంప్లాయిస్ చర్చిని సందర్శించి అక్కడ ప్రార్థన చేశారు. ఆ తర్వాత సీపీఎం, సీపీఐ(మాస్ లైన్) ప్రజాపంథా జిల్లా కార్యాలయాలకు వెళ్లి ఎన్నికలప్పుడు తనకు మద్దతునిచ్చి భారీ విజయానికి సహకరించినందుకు ఆ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు ఎంపీ కి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..తన గెలుపును.. అందరి విజయంగా భావిస్తానని కృతజ్ఞతలు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థిగా ప్రజాస్వామ్య పరిరక్షణకు తనవంతుగా లోక్ సభలో గళం విప్పుతానని అన్నారు. లోక్ సభ లో ప్రతిపక్ష హోదాలో ఉన్న తాము రాహుల్ గాంధీ నేతృత్వంలో ముందుకు సాగుతామని తెలిపారు. ఓ ఎంపీగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా కలిసి విన్నవించొచ్చని అభయం ఇచ్చారు.

సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ..

నిరంకుశ బీజేపీని నిలువరించేందుకు ఇండియా కూటమికి మద్దతు ఇచ్చామని, భవిష్యత్తులోనూ ప్రజా వ్యతిరేక పోరాటాలలో కలిసి వస్తామని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్, రైతాంగ సమస్యలను ఈ సందర్భంగా ఎంపీ దృష్టికి తీసుకురాగా.. జిల్లా మంత్రులతో సంప్రదించి త్వరితగతిని పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమాల్లో... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, మిక్కిలినేని నరేందర్, సీపీఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, సుబ్బారావు, కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, బషీరుద్దీన్, డాక్టర్ భారవి, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వె%శీ%కటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ , గుర్ర%శీ% అచ్చయ, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, బందెల వెంకయ్య, సీవై.పుల్లయ్య, శివలింగం, కమ్మ కోటి నాగేశ్వరరావు, పుసులూరి నరేందర్ ఝాన్సీ, ఆజాద్, కే.శ్రీను తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా సచిన్, వెంకటేశ్వర్లు



**(సి కె న్యూస్ ప్రతినిధి. రమణయ్య)**గూడూరు జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులుగా హైపర్ ఛానల్ రిపోర్టర్ (సచిన్) వి నాగేంద్ర, (టీవీ-5 )ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కాలనీలో హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా వి నాగేంద్ర,ప్రధాన కార్యదర్శిగా బొలిగర్ల వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా (ఐ న్యూస్ )గూడూరు డివిజన్ రిపోర్టర్ కే సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా యాక్ట్ ఛానల్ రిపోర్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా గూడూరు డివిజన్ మహా న్యూస్ రిపోర్టర్ అల్తాఫ్, ప్రజాబంధం దినపత్రిక ఎడిటర్ మీజూరు మల్లికార్జున్ , న్యాయ సలహాదారుగా గూడూర్ డివిజన్ (ఏబీఎన్) ఛానల్ రిపోర్టర్ పి రమేష్, కార్యవర్గ సభ్యులుగా గూడూరు డివిజన్ ( 10 టీవీ) రిపోర్టర్ మందా ప్రభుదాస్, గూడూరు డివిజన్(6టీవీ) రిపోర్టర్ రఘు, ఉదయం దినపత్రిక గూడూరు డివిజన్ రిపోర్టర్ బాబు మోహన్ దాస్, ఇప్పుడు దినపత్రిక రిపోర్టర్ ఉడుతా శశిధర్ లను ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా

# విద్యుత్ షాక్ మరణానికి విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలి ఆర్.జనార్ధన్....

**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూలై 7,**భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెం లో కరెంట్ షాక్ కు గురయి మరణించిన ఉద్ది శంకరయ్య అనే రైతు మరణానికి విద్యుత్ అధికారులే పూర్తి బాధ్యత వహించి ఉద్ది శంకరయ్య కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించి,రైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యకులు చిర బోయిన రాజయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత, ఐ ఎఫ్ టి యులి జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, లిపీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ లు డిమాండ్ చేశారు. వ్యవసాయ బావుల వద్ద,పోలాలలో ఎక్కడ చూసిన కరెంట్ పోల్లు వంగి ఉండడం, విద్యుత్ తీగలు నేలకు ఆనుకుని ఊయలల మాదిరిగా భూమి పైననే ఊగుతున్నప్పటికీ, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మాములు అయిపోయిందని, విద్యుత్ మరణాలు కోకొల్లలుగా జరుగుతున్నప్పటికీ విద్యుత్ అధికారులకు చీమకుట్టినట్లుగా లేకపోవడం వల్లనే, పట్టించుకోకుండా ఉండడం మూలంగానే భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెంలో ఉద్ది శంకరయ్య అనే రైతు చనిపోయాడని అన్నారు.

మనిషి ప్రాణం ఎంత విలువైందో, దాని కనుగుణంగా నే రైతుల పట్ల, వ్యవసాయ బావుల వద్ద కరెంట్ స్తంభాలు,వైర్లు ఎట్లా ఉన్నాయనే విషయంలో కూడా అంతే జాగ్రత్తగా, బాధ్యతగా డ్యూటీ చేసినపుడే ఇలాంటి దుర్ఘటనలను నివారించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి విషయంలో ముఖ్యంగా, ప్రమాదకరమైన విద్యుత్ తీగలు, ట్రాన్స్ ఫారాలు, కరెంట్ పోల్లు,చెట్లు,పుట్టలు ఉన్న ప్రదేశాలలో విద్యుత్ తీగలు,స్తంభాలు నేల మీద పడిఉన్నపుడు అధికారులు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని, విద్యుత్ ఉన్నతాధికారులు అజాగ్రత్త ల విషయంలో నిక్కచ్చికంగా ,నియంత్రణ, కట్టుదిట్టమైన చర్యలు ఉండాలని పేర్కొన్నారు. ఇదే సమయంలో విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా కొనసాగుతున్న క్రింది స్థాయి ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో 12 గంటలకు పైగా సర్వీస్ చేస్తున్నారని,వారికి కనీస వేతనం 26 వేలుగా నిర్ణహించి అమలు చేయాలని, వారికి ఎప్పటికపుడు విద్యుత్ జాగ్రత్తల పట్ల తగిన విధంగా తర్ఫీదు(శిక్షణ) ఇవ్వాలని,రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## మార్కెట్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



**సి కె న్యూస్ ప్రతినిధి:**నర్సంపేట మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన పాలయి శ్రీనివాస్ ని నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేయడం జరిగింది, అనంతరం మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వ్యవసాయ మార్కెట్ సంబంధించిన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేపరచారు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మూడోసారిగా మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైనందుకు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్,మోహన్, జెల్లా నరేష్,సుమంత్,ఇమ్రాన్, సాయి, పూర్ణచందర్, ఏకాంబరం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలి: కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి..



**ఎల్బీనగర్, సి కె న్యూస్ ప్రతినిధి:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, ఎల్బినగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ తో కలసి హయత్ నగర్ పాత గ్రామంలోని ముదిరాజ్ బస్తీ లో డెంగ్యూ , మలేరియా, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా దోమల ద్వారా మలేరియా, మెదడువాపు, చికెన్ గున్య, వ్యాప్తి చెందే అవకాశం ఉందని . కావున బస్తిలో దోమలు వ్యాప్తి చెందకుండా సంపుల వద్ద, కూలర్ల, డ్రమ్ములు, పూల కుండీలు, పాతబడిన వస్తువుల్లో నీటి నిల్వలు లేకుండా తాగుజాగ్రత్తలు తీసుకోవాలని, వాతావరణ మార్పుల వల్ల గోరువెచ్చని నీటి మాత్రమే తాగాలని వారు సూచించారు. అంతేకాకుండా డివిజన్ వాసులందరూ చెత్తాచెదారం బహిరంగ ప్రదేశాలలో వేయకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆటో లో మాత్రమే వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. పరిసరాల పరిశుభ్రత పట్ల సామాజిక బాధ్యత కన్నా వ్యక్తిగత బాధ్యత ఉన్న రోజే ప్రజలందరం ఆయురారోగ్యాలతో ఉంటారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి పరిసర ప్రాంతలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ యాదయ్య, సీనియర్ ఎండమాలజిస్ట్ రజిని, ఎండమాలజి సిబ్బంది, బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, సీనియర్ నాయకులు పాండాల శ్రీను, ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, నాయకులు గంగాని శ్రీను, వస్పురి వెంకటేష్, జనార్దన్, ఎర్రవెలి సత్యనారాయణ, నరేష్, ఉగాది బాలు, నాయకులు, కాలనీ వసులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు తీగలపై పడ్డ చెట్టుకొమ్మలు.

- ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో.
- ఉదయం 6 గంటల 8 గంటల వరకు విద్యుత్ అంతరాయం.



**గూడూరు మహబూబాబాద్ సి కె న్యూస్ ప్రతినిధి:**
శనివారం సాయంత్రం భారీగా ఈదురు గాలులతో వర్షం పడటంతో కరెంటు తీగలపై చెట్టు కొమ్మలు తెగిపడ్డాయి. దీంతో సామాజిక ఆరోగ్య కేంద్రంలో విద్యుత్కు అంతరాయం జరిగింది. ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు విద్యుత్తు నిలిచిపోవడంతో విద్యుత్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి పడిన చెట్టు కొమ్మలని తీసి లేదా కరెంటును సరఫరా చేయించారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## లౌకిక, ప్రజాస్వామ్య భారత్ భవిష్యత్తు భద్రమేనా?

.36పద్దెనిమిదవ లోక్‌సభ ఎన్నికల ప్రజా తీర్పు లౌకిక, ప్రజాస్వామ్య భారత్‌ను కాపాడుతుందా? మన మహోజ్వల జాతీయోద్యమ నిర్మాతలు వ్యవస్థాపించిన లౌకిక, ప్రజాస్వామిక భారత గణతంత్ర రాజ్యానికి భద్ర భవిష్యత్తును కల్పిస్తుందా? ఇటీవలి అసాధారణ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై మా ఆరు భాగాల విశ్లేషణను పై ప్రశ్నల పై విస్తృత వివేచనతో ముగిస్తున్నాం. ఒక విధంగా ఆ ప్రశ్నలకు సమాధానం అవుననే చెప్పాలి. ఈ సార్వత్రిక ఎన్నికలు అధికార పక్షం సర్వోన్నత నాయకుడి పాలనపై ఒక రెఫరెండం (ప్రజాభిప్రాయ సేకరణ). గత పది సంవత్సరాలుగా తాను సాగించిన నిరంకుశ పాలనకు, రాబోయే ఐదేళ్లలో మన గణతంత్ర రాజ్యాన్ని కూల్చివేసేందుకు ఎటువంటి మినహాయింపులు లేని ప్రజామోదాన్ని మోదీ ప్రగాఢంగా అభిలషించారు. భారత ప్రజలు ఆయన భావి పథకాన్ని ఆమోదించేందుకు తిరస్కరించారు. హిందూ ఓటర్ల మద్దతును పొందేందుకు ప్రధాని మోదీ తెంపరితనంతో ముస్లిం వ్యతిరేక భావోద్వేగాలను తీవ్రంగా రెచ్చగొట్టారు. అయితే హిందూ మెజారిటేరియన్ రాజకీయాలు ప్రబలంగా ఉన్న హిందీ రాష్ట్రాలలో సైతం మోదీ మతతత్వ ప్రకటనలను ఓటర్లు ఊపేక్షించారు. తత్కారణంగానే ఈ సార్వత్రిక ఎన్నికలలో ప్రజా తీర్పు నరేంద్ర మోదీకి వ్యక్తిగత ఓటమి అని చెప్పితీరాలి. అజేయుడుగా మోదీ అందుకుంటున్న కీర్తి హారతులు దాదాపుగా ఆరిపోయాయి.

ఈ ప్రజా తీర్పు పర్యవసానాలు స్పష్టమే. నిర్దయాత్మకమైన నిరంకుశ పాలన నుంచి ఎలాంటి పౌర స్వేచ్ఛలకు తావులేని సంపూర్ణ నియంతృత్వ రాజకీయ వ్యవస్థగా భారత ప్రజాస్వామ్య తిరోగమనం నిలిపివేయబడింది. అధికారపక్షం లోపలా, వెలుపలాబీ పార్లమెంటులోనూ, బయటా ప్రజాస్వామిక అవకాశాలు మెరుగుపడ్డాయి. హిందూ మెజారిటేరియన్ రాజ్య వ్యవస్థకు అను కూలంగా లౌకికవాద సమాజ నిర్మాణంపై రాజ్యాంగ దార్శనికతను ధ్వంసం చేస్తోన్న సంకుచిత భావజాల కార్యక్రమానికి విఘాత మేర్పడింది. ఏమైనా ఈ పర్యవసానాలు కీలకమైనవే కానీ, లౌకిక, ప్రజాస్వామిక భారత్‌కు భద్ర భవిష్యత్తును సమకూర్చేదిగా ఈ ప్రజా తీర్పును పరిగణించలేము. అవి ఎన్నికల తీర్పు పర్యవసానాలే కానీ ప్రజల ఉద్దేశాలుగా పరిగణించలేము. మా విశ్లేషణ చాల వరకు ఎన్నికల తుది ఫలితాలపై ఆధారపడి చేసిందే. ఓటర్ల మనసులోని మాటలను తెలుసుకునే వరకు ఈ నిర్ధారణలు ఎంత వరకు సబబైనవో చెప్పలేము. అదృష్టవశాత్తు లోక్‌నీతి%-%సిఎస్‌డిఎస్ నిర్వహించిన పోస్ట్ పోల్ సర్వేలో వెల్లడయిన వివరాలు ఓటర్ల ఉద్దేశాలను తెలుసుకునేందుకు తోడ్పడేవిగా ఉన్నాయి. పోలింగ్ అనంతరం 20 వేల మందికి పైగా ఓటర్లను పలు అంశాలపై ప్రశ్నించి సేకరించిన వివరాలవి.

తొలుత మన ప్రజాస్వామ్యంపై ఓటర్ల అభిప్రాయాలను చూద్దాం. ఒక విషయం స్పష్టం: ఏడు దశాబ్దాల ప్రజాస్వామిక పాలన ప్రజలకు ప్రజాస్వామిక ఆలోచనా అలవాట్లను అలవర్చాయి, సందేహం లేదు. వాటిని మార్చడం అంత తేలిక కాదు. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికల ద్వారా ప్రభుత్వాన్ని మార్చేందుకు సమకూరే అవకాశాన్నే ప్రజాస్వామ్యంగా సగటు భారతీయుడు భావిస్తున్నాడని ఈ సర్వే వెల్లడించింది. సుదీర్ఘకాలం ఏకపార్టీ పాలన కంటే ప్రతి ఐదేళ్లకొకసారి ప్రభుత్వం మారిపోవడమే అభివృద్ధికి ఇతోధికంగా దోహదపడుతుందని ఈ సర్వేలో పాల్గొన్న ప్రతి ముగ్గురిలో ఇద్దరు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి వచ్చిన పాలకులపై నిరోధాలు ఉండి తీరాలనే భావనను అత్యధికులు సమర్థించారు. ఇటువంటి నిరోధాలను ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలనను ప్రభావితం చేసే హక్కు, నాయకులు విధాన నిర్ణయాలు తీసుకునే క్రమంలో జోక్యం చేసుకునే హక్కు ప్రజలకు ఉండి తీరాలనే భావనను 77 శాతం మంది సమర్థించారు. ప్రభుత్వ నిర్ణయాలు సబబుగా లేని పక్షంలో వాటిపై అభ్యంతరం తెలిపే హక్కు ప్రజలకు ఉండి తీరాలని కూడా 77 శాతం మంది గట్టిగా అభిప్రాయడ్డారు. ఇది మోదీ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఆక్షేపించడమే కాదూ? ఇంతకంటే ముఖ్యమైన భావన రాజ్యాంగ బద్ధమైన నిరోధాలు, సమతౌల్యతలు. ఎన్నికైన ప్రభుత్వ అధికారాలను న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థలు అదుపు చేయాలని 68 శాతం మంది విశ్వసిస్తున్నారు. సగటు భారతీయ ఓటరుకు ఉదారవాద ప్రజాస్వామ్యం గురించిన అవగాహన లేకపోవచ్చు గానీ పాలకులు జవాబుదారీ తనం లేకుండా వ్యవహరించడాన్ని, వారి నిర్హేతుక నిర్ణయాలను, అడ్డూ అదుపూ లేకుండా అధికారాల చెలాయింపును అంగీకరించడానికి అతడు సుముఖంగా లేడు.

'ఎన్నికల గురించి ఆలోచించనవసరం లేకుండా సమర్థ పాలననందించగల ఒక శక్తిమంతుడైన నాయకుడి అవసరం మనకు ఉంది' అనే నియంతృత్వ పాలన అనుకూల అభిప్రాయంతో ప్రతి నలుగురిలో ఒక్కరు మాత్రమే ఏకీభవించడం గమనార్హం. ఆ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నవారు 2019లో కంటే 2024లో పదిశాతం మంది తక్కువగా ఉన్నారు. అంతే కాదు, ఆ అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తున్నవారు 2019లో కంటే ప్రస్తుతం 2 శాతం అధికంగా ఉన్నారు. చెప్పవచ్చినదేమిటంటే మోదీ ప్రభుత్వం సంపూర్ణ నియంతృత్వ వ్యవస్థ వైపుగా ప్రయాణిస్తుండగా ప్రజలు అందుకు విరుద్ధ మార్గంలో ముందుకు సాగాలని గట్టిగా అభిలషిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియపై నమ్మకం కూడా దిగజారిపోయింది. ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై విశ్వాసం 57 శాతం నుంచి 47 శతానికి తగ్గిపోయింది. అలాగే ఈవీఎమ్‌ల విషయంలో కూడా ఓటర్ల నమ్మకం 57 శాతం నుంచి 34 శాతానికి తగ్గిపోయింది. ఈ ప్రాథమిక ప్రజాస్వామిక ప్రమాణాల ఉల్లంఘనకు మోదీ ప్రభుత్వమే కారణమని ప్రజలు విశ్వసిస్తున్నారా లేదా అన్నది చెప్పలేము. అయితే సరిగ్గా ఎన్నికల ముందు ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడాన్ని ప్రజలు ఆమోదించడం లేదు. నిజానికి అవినీతి ఆరోపణలపై కాకుండా రాజకీయ కారణాలతోనే అరెస్ట్ చేయడం జరిగిందని పలువురు స్పష్టంగా చెప్పారు. మోదీ ప్రభుత్వాన్ని మీరెందుకు అయిష్టపడుతున్నారన్న ప్రశ్నకు 0.8 శాతం మంది 'నియంతృత్వ పాలన' అని సమాధానమిచ్చారు. మోదీ ప్రభుత్వానికి మరొక అవకాశం ఇచ్చేందుకు ఎందుకు నిరాక రిస్తున్నారన్న ప్రశ్నకు 1.1 శాతం మంది 'అసహన వైఖరులు, పౌర స్వేచ్ఛలను పరిమితం చేయడం' అని సమాధానమిచ్చారు.

లౌకికవాదం విషయంలో ఓటర్ల వైఖర్లకు సాక్ష్యాధారాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇదేమీ ఆశ్చర్యకరం కాదు. ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా మెజారిటేరియన్ పాలనకు అనుకూలంగా బీజేపీ ఎలా మార్చివేసిందో ప్రొఫెసర్ సుహాస్ పల్షికర్ పదే పదే నిర్ధారించారు. మోదీ ప్రభుత్వాన్ని గురించి తాము ఇష్టపడే అంశం అయోధ్యలో రామాలయాన్ని ప్రారంభించడమేనని 22 శాతం మంది పేర్కొన్నారు. అయితే ఆ ఆలయం కారణంగా మోదీ సర్కార్‌కు మరొక అవకాశాన్ని ఇవ్వాలని అభిప్రాయపడినవారు కేవలం 5 శాతం మంది మాత్రమే ఉన్నారు. ఏమైనా బీజేపీ శ్రేణులలో అనేక మందిని, ఆ పార్టీపక్షాన్నే ఉండిపోవడానికి రామాలయం అంశం ఇతోధికంగా పురిగొల్పింది. బీజేపీ వైపు ఓటర్లు మొగ్గడానికి మందిర్ అంశం పెద్దగా తోడ్పడలేదని ఆ సర్వే స్పష్టం చేసింది.

సమ్మిళిత భారత్ భావనపై దాదాపుగా ఏకీభావం ఉందని ఎన్నికలకు ముందు లోక్‌నీతి%-%సిఎస్‌డిఎస్ నిర్వహించిన సర్వేలో వెల్లడయింది. ఈ వైఖరి 'ఎన్నికల ప్రచారంలో మోదీ గొంతు చించుకున్న 'చొరబాటుదారులు' కథనానికి పూర్తిగా విరుద్ధమైనది. ఇండియా కేవలం హిందువులదే' అన్న ప్రకటనను అంగీకరించిన ప్రతి ఒక్క ఓటరుకు ప్రత్యామ్నాయంగా 'ఇండియా కేవలం హిందువులదేకాదు, అన్ని మతాల వారిది' అన్న భావనను సమర్థిస్తున్న ఓటర్లు ఏడుగురు ఉన్నారు. మెజారిటేరియనిజం నిర్దిష్ట వ్యక్తీకరణలను ప్రజలు తిరస్కరిస్తున్నట్టు పోస్ట్ పోల్ సర్వే వెల్లడించింది. 'ప్రజాస్వామ్య వ్యవస్థలో అధిక సంఖ్యాక వర్గాల వారి అభిప్రాయానికి ప్రథమ, అగ్ర ప్రాధాన్య మివ్వాలన్న' వాదనను వ్యతిరేకిస్తున్నవారు 2019లో కంటే 2024లో అధికంగా ఉన్నారని స్పష్టమయింది. ఈ వాదనలతో ఏకీభవిస్తున్నవారి సంఖ్య 2004, 2009లో కంటే ఎక్కువగా ఉన్నది.మోదీ జాతీయ రాజకీయాలలోకి వచ్చిన 2014లో ఈ వాదనను అంగీకరించినవారు 40 శాతం మంది కాగా 2019లో వారు 29 శాతానికి, 2014లో 21 శాతానికి తగ్గి పోయారు. ఇదే సమయంలో మైనారిటీ వర్గాల వారి హక్కులకు మద్దతునిస్తున్న వారి సంఖ్య పెరగలేదు. ఈ అంశంపై ప్రధాని మోదీ ప్రచారం ఓటర్ల వైఖరిని ప్రభావితం చేసి ఉంటుంది. మైనారిటీల ప్రయోజనాలను పరిరక్షించడమనేది ప్రభుత్వ బాధ్యత అన్న అంశానికి మద్దతునిచ్చినవారు రెండు దశాబ్దాల క్రితం 67 శాతం మంది ఉన్నారు. వీరి సంఖ్య 2014 తరువాత క్రమంగా తగ్గిపోసాగింది. ఇప్పుడు అది 38 శాతంగా ఉన్నది. అదే విధంగా మైనారిటీ వర్గాల వారికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలన్న వాదనతో పూర్తిగా ఏకీభవిస్తున్నవారు 2019లో 34 శాతం నుంచి 2024లో 27 శాతానికి తగ్గిపోయారు. అయితే ఇదే సమయంలో ఆ అభిప్రాయంతో ఏకభవించని వారి సంఖ్య కూడా అదే నిష్పత్తిలో తగ్గిపోయింది. మెజారిటేరియన్ వాదంకు సంబంధించిన రాజకీయ దృక్కోణాలలో సంయమనం ఉన్నప్పటికీ మైనారిటీలను సాంస్కృతికంగా కలుపుకుపోవాలన్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. 'మైనారిటీ వర్గాల వారు అధిక సంఖ్యాక వర్గాల వారి ఆచారాలను అనుసరించాలన్న' వాదనతో ఏకీభవిస్తున్న ఓటర్లు 2019నాటి కంటే ఇప్పుడు 7 శాతం అధికంగా ఉన్నారు. మొత్తం మీద లౌకికవాద సమాజాన్ని నిర్మించుకోవాలన్న రాజ్యాంగ ఆదర్శానికి మద్దతు స్పష్టంగా, బలంగా లేదు అయితే మెజారిటేరియన్‌వాద తుఫానులో భారతీయ ఓటర్లు కొట్టుకుపోలేదు. వారు తమ లౌకికవాద విశ్వాసాలతో గట్టిగా నిలబడ్డారు. లౌకిక, ప్రజాస్వామిక భారత్ భద్ర భవిష్యత్తుకు భరోసానివ్వనప్పటికీ భారత రిపబ్లిక్ మహోన్నత స్ఫూర్తిని పునరుజ్జీవింపచేసేందుకు దోహదం చేసే రాజకీయాలకు అవసరమైన ఆధారాన్ని ఇటీవలి సంచలనాత్మక ప్రజా తీర్పు సమకూరుస్తోంది. 8

# ఇంట్లో మొక్కలు పెంచితే.. బోలెడన్ని ప్రయోజనాలు

### గాలిని శుభ్రం చేసే శక్తి మొక్కలకు ఉంది

### వీటి నుంచి అదే పనిగా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల

### ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం

### ఇంటి మొక్కలతో నాణ్యమైన నిద్ర, ఆరోగ్యం

కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారు. మొక్కలపై, పర్యావరణంపై ప్రేమతోనే అనుకోకండి. మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక అంశం తెగ ట్రెండింగ్ అయింది. కూలర్ లో నీళ్లు పోస్తున్న ఫొటోను పెట్టి.. 'మొక్కలకు నీళ్లు పోస్తే ఈ అవస్థ తప్పేదిగా' అంటూ క్యాప్షన్ పెట్టారు. ఇది చాలా మందిని ఆలోచింపచేసింది. ఇందులో నిజంగా ఎంతో అర్థం ఉండడంతో తెగ షేర్ కూడా అయింది. అవును నిజమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి, అవి చెట్లుగా మారితే బతికి ఉన్నంత కాలం అవి మనకు నీడను ఇవ్వడమే కాదు. ఎంతో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని, పర్యావరణ కాలుష్యం నుంచి రక్షణనిచ్చే చెట్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం.



**వాయు నాణ్యత**

ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్ అవసరం నేడు ఎంతో ఉంది. దీనికి కారణం వాయు, పారిశ్రామిక కాలుష్యం అధికం కావడమే. ఇంట్లో ఒక ప్యూరిఫయర్ ఉంటే ఎంత మేలు చేస్తుందో తెలియదు కానీ, ఒక్క చెట్టు ఉంటే అంతకంటే ఎక్కువ మేలు చేస్తుందని చెప్పొచ్చు. మొక్కలు సహజంగానే గాలిని ఫిల్టర్ చేసే సాధనాలు. గాల్లోంచి హాని కారకాలను తొలగిస్తాయి. ఇంట్లోని కుండీల్లో పెంచుకునే స్పైడర్ ప్లాంట్స్, పీస్ లిల్లీస్ తదితర మొక్కలు హానికారక టాక్సిన్లను తొలగిస్తాయి. ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయి.

**ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం**

ఇంట్లో మొక్కలతో మరో ప్రయోజనం మనలో ఒత్తిడి తగ్గుతుంది.

ఆందోళన కూడా ఉపశమిస్తుంది. ఎందుకంటే మొక్కల నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతుంది. అది మనసుకు ఉల్లాసాన్నిస్తుంది. మొక్కలు చుట్టూ ఉంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, జ్ఞాపకశక్తికి చురుగ్గా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడుపై మొక్కలు చూపించే సానుకుల ఫలితాలే దీనికి కారణం.

**వ్యాధి నిరోధక శక్తి**

ఇంట్లో పెంచుకునే మొక్కలతో వ్యాధి నిరోధక శక్తి బలపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మొక్కలు ఫైటోసైడ్స్ ను విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ పై పోరాడడంలో సాయపడే సహజ రసాయనం ఫైటోసైడ్స్.

**నాణ్యమైన నిద్ర**

మొక్కలు మన నిద్ర నాణ్యతను కూడా పెంచుతాయి. ఎందుకంటే మొక్కల నుంచి మనకు చక్కని ఆక్సిజన్ అందడం వల్ల నిద్ర నాణ్యత మెరుగు పడుతుంది. ఒత్తిళ్లు కూడా తగ్గుతాయి. కనుక మంచి నిద్ర సాధ్యపడుతుంది.

# రోజువారీ ఇవి అందేలా చూసుకుంటే.. జుట్టు రాలడాన్ని నివారించవచ్చు!

### శిరోజాలకు పోషకాల అవసరం ఎంతో

### బయోటిన్, విటమిన్ ఈ, సీ, ఏ అందేలా చూసుకోవాలి

### ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తోనూ ప్రయోజనం



శిరోజాలు రాలిపోవడం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. పోషకాలు లోపించొచ్చు. లేదంటే ఒత్తిడి, ఆందోళన కారణం కావచ్చు. హార్మోన్లలో మార్పులతోనూ శిరోజాలు రాలిపోయే సమస్య ఎదురవుతుంది. అయితే కారణాన్ని గుర్తిస్తే ఈ సమస్యను సులభంగానే నయం చేసుకోవచ్చు. నివారించలేని సమస్య ఇది కానే కాదు. ముఖ్యంగా శిరోజాలకు బలాన్నిచ్చే ముఖ్యమైన పోషకాలు కొన్ని ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారం రూపంలో అందేలా చూసుకోవాలి.

**బయోటిన్**

ఇది బీ 7 విటమిన్. ఇది లోపించడం వల్ల శిరోజాలకు బలం తగ్గుతుంది. బయోటిన్ లోపించినప్పుడు జుట్టు కుదుళ్లకు సరిపడా ఆక్సిజన్ సరఫరా కాదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దాంతో జుట్టు రాలుతుంది. 18 ఏళ్లు నిండిన వారు ప్రతి రోజూ 30 ఎంసీజీ నుంచి 100 ఎంసీజీ వరకు బయోటిన్ అందేలా చూసుకోవాలి. బయోటిన్ కొంచెం ఎక్కువైనా మూత్రం ద్వారా విసర్జితం అవుతుంది.

**విటమిన్ ఏ**

సాధారణంగా విటమిన్ ఏ అంటే కంటి ఆరోగ్యానికే అనుకుంటుంటాం. కానీ, ఇది శిరోజాల ఎదుగుదలకూ ముఖ్యమే. విటమిన్ ఏ ఎక్కువైనా ప్రమాదమే. అందుకని రోజులో 900 ఎంసీజీ పరిమాణం మించకుండా విటమిమన్ ఏ తీసుకోవచ్చు. ఎక్కువ తీసుకుంటే అదనపు మొత్తాన్ని మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపలేదు. శరీరంలోనే నిల్వ చేసుకుంటుంది. కనుక మోతాదు మించకూడదు.

**ఐరన్**

మన శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను ఎర్ర రక్త కణాలు చేరవేస్తాయి. అప్పుడు జీవక్రియలు సాఫీగా నడుస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలి. ఐరన్ లోపిస్తే జుట్టు కూడా రాలిపోతుంది. రోజులో పెద్దవారు గరిష్టంగా 45 ఎంజీ మించకుండా ఐరన్ అందేలా చూసుకోవాలి.

**ఒమెగా 3**

ఇవి మంచి కొవ్వులు. జుట్టు ఎదిగేందుకు సైతం ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడుతాయి. జుట్టు రాలిపోతున్న వారికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, 6 యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లను ఇచ్చి చూసినప్పుడు మంచి ఫలితాలు కనిపించాయి.

**విటమిన్ డీ**

విటమిన్ డీ లోపం అలోపీసియాకు దారితీస్తుంది. అంటే మహిళల్లో బట్టతలను ఇలా చెబుతారు. వెంట్రుకలకు సంబంధించి కొత్త ఫాలికల్స్ ఏర్పడడంలో విటమిన్ డీ ప్రభావం ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. పెద్దలు రోజువారీ 600 ఐయూల మేరకు విటమిన్ డీ అందేలా చూసుకోవాలి.

**విటమిన్ ఈ**

విటమిన్ ఈ కూడా జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరం. ఇది లోపించినా జుట్టు రాలిపోవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రోజువారీగా 3-4 ఎంజీ మేర తీసుకోవచ్చు.

**విటమిన్ సీ**

వ్యాధి నిరోధక శక్తిని విటమిన్ సీ పెంచుతుంది. చర్మం, శిరోజాల ఆరోగ్యానికి కారణమయ్యే కొల్లాజెన్ ను పెంచుతుంది. రోజులో 50-75 ఎంజీ మధ్య విటమిన్ సీని ఆహారం ద్వారా అందేలా చూసుకోవాలి. పోషకాల లోపం లేకుండా జాగ్రత్త పడిన తర్వాత కూడా జుట్టు రాలే సమస్య తగ్గకపోతే.. అప్పుడు వైద్యుల సలహా అవసరపడుతుంది.

సాక్షి అగర్వాల్ చిక్ బ్లాక్ ఎన్‌సెంబుల్‌లో ఉష్ణోగ్రతలను పెంచుతుంది



# బీ-అలెర్ట్...చిరుతలా దూసుకొస్తుంది!



ఇన్‌స్టాగ్రామ్‌లో అన్వేషి జైన్ అద్భుతమైన చిత్రాలు



బీ –అలెర్ట్ చిరుతలా దూసుకొస్తున్న చిచ్చర పిడుగుతో తస్మాత్ జాగ్రత్త! అవును అతిలోక సుందరి తనయ జాన్వీకపూర్ ని చూస్తుంటే మిగతా భామలంతా అలెర్ట్ కావాల్సిందే అన్నంతగా సన్నివేశం కనిపిస్తుంది. అమ్మడు సరైన టైమ్ చూసుకుని టాలీవుడ్ లో 'దేవర'తో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియాలో టాలీవుడ్ దూసుకుపోతున్న సమయంలో జాన్వీ ఎంట్రీ సర్వత్రా చర్చకు దారి తీస్తోంది. తొలి సినిమా రిలీజ్ కాక ముందే రామ్ చరణ్ సరసన ఛాన్స్ అందుకుంది.

బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తోన్న ఆర్ సీ –16 లోనూ అవకాశం అందుకుని మిగతా భామల గుండెల్లో రెళ్లు పరిగెట్టించేలా చేస్తుంది. అటు తారక్..ఇటు చరణ్ ఇద్దరి సరసన ఒకేసారి ఛాన్స్ అందుకోవడం అంటే ఆషామాషీనా? అందులోనూ అందమైన భామల నుంచి తీవ్రమైన పోటీ వాతావరణంలో ఇద్దరు సూపర్ స్టార్ల సరసన ఛాన్స్ అంటే? తనకి మాత్రం నల్లేరు మీద నడకలాంటిందే అనిపించింది. అలాగని జాన్వీ కపూర్ బాలీవుడ్ లో వీరప్రతాపం చూపించిందా? అంటే అదేం లేదు. నటిగా అక్కడా ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటుంది. బిజీ అవుతోన్న తరుణంలో టాలీవుడ్ లోనూ ఎంట్రీ ఇచ్చింది. మరి ఈ అవకాశాలు ఎలా సాధ్యమైంటే? మామ్ వేసిన పునాదితోనే ఇదంతా సాధ్యమవుతుంది. శ్రీదేవికి టాలీవుడ్ లో ఉన్న క్రేజ్ కారణంగానే ఇలా వరుసగా ఛాన్సులు ఒడిసిపట్టుకుంటుంది. వెనుక బోనీ కపూర్ కూడా చక్రం తిప్పడంతో కాపింటీషన్ నుంచి కొంత మంది భామలు ఎగ్జిట్ అవుతున్నారు.


దీంతో జాన్వీకి గేట్లు తెరుచుకుంటున్నాయి. జాన్వీ కమిట్ అయిన ఈ రెండు సినిమాలు గనుక సక్సెస్ అయితే ఆమె వేగాన్ని ఆపడం అసాధ్యమనే చెప్పాలి. హీరోలందర్నీ అమ్మడు రౌండప్ చేసేస్తుంది. కొత్త వాళ్లకు ఛాన్స్ ఇవ్వకుండా అన్నింటా నేనే అంటోంది. శ్రీలీల..రష్మిక మందన్న లాంటి ఫామ్లో ఉన్న ఫాలోయింగ్ భామల్ని సైతం జాన్వీ సైడేస్తుందని అప్పుడే గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి. ఏది ఏమైనా అంతిమంగా నిలబెట్టేది సక్సెస్ ఒక్కటే అన్నది అంతా గుర్తుంచుకోవాల్సి విషయం.

# జాదూగాళ్ సోనారిక సిమసిమలు

తమన్నా అందమైన చీర చిత్రాలు



జాదుగాడు చిత్రంతో తెరకు పరిచయమైంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. నాగశౌర్య సరసన నటించిన ఈ బ్యూటీ ఆరంభం గ్లామర్ షోకి వెనకాడలేదు. బెల్లంకొండ %--%స్పీడున్నోడు%--%లోనూ సోనారికా నటించింది. %--%ఈడోరకం ఆడోరకం%--%తో మంచు కాంపౌండ్ లో అడుగుపెట్టింది. ఆ తర్వాత బాలీవుడ్ లో సాన్ సీన్ అనే చిత్రంలో నటించింది. ఇంద్రజిత్ అనే తమిళ చిత్రంలోనూ నాయికగా నటించింది. కానీ సౌత్ లో ఈ బ్యూటీకి సరైన లక్ చిక్కలేదు. అవసరమైన విజయం దక్కలేదు. చివరికి టీవీ సీరియళ్లతో బిజీ అయింది. హిందీలో హరహర మహదేవ్ సీరియల్ తో సోనారిక నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ లో దూకుడు పెంచిన సోనారిక హాటెస్ట్ ఫోటోషూట్లతో



విరుచుకుపడుతోంది.

ప్రస్తుతం ఓటీటీలోను ఈ భామ అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. మధ్యతరగతి నుండి వచ్చిన ఈ బ్యూటీ ఒకటిన్నర దశాబ్దాల పాటు ప్రయత్నాలను కొనసాగించింది. వెబ్ సిరీస్ లు, సినిమాల జోన్‌లోకి ప్రవేశించడానికి టీవీ నుండి విరామం తీసుకున్న ఈ బ్యూటీ ఇటీవల పలువురు దర్శకనిర్మాతలతోను మంతనాలు సాగిస్తున్నానని తెలిపింది. మరోవైపు సోనారిక సోనారిక సోషల్ మీడియాల్లోను స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా బికినీలో నదిలో స్నానానికి వెళుతున్న ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. అక్కడ సూర్యాస్తమయం వేళ సోనారిక నీటిలో జలకాలాటలకు వెళుతోంది. ఈ అందమైన ఫోటోలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఇతర విషయాలు టచ్ చేస్తే... సోనారిక స్లైస్-ఆఫ్-లైఫ్ సిరీస్ - నో కిడ్డింగ్ - లో నటించిన సోనారిక కరణ్ (రజ్దాన్) సర్ చిత్రం హిందుత్వ చిత్రంలోను నటించింది. లక్నో బ్యూటీ సోనారికకు బిజనెస్ మేన్ వికాష్ పరషార్ తో ఇంతకుముందు నిశ్చితార్థమైంది. ఈ జంట ఫోటోలు కూడా అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. అయితే పెళ్లి గురించిన ఎలాంటి అప్ డేట్ లేదు.

కృతి సనన్ షో-స్టాపింగ్ గ్రీన్ డ్రెస్

